నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

wednesday 01-05-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 28 Rs 6.00

ఎక్స్‌క్లూసివ్ exclusive

## He Ruined The Sub-Contractors Episode-3

# Families Of Victims Utterly Ruined By Konda



Never showed his face to people while he was in power

Never bothered about Chevella Constituency

He always concentrated on his business activities

Except for contracts he never bothered anything

Not paid bills to sub-contractors who believed him

Now sub-contractors on roads

Now he is in house to house campaign seeking votes

He spreading the false information

He has shown Rs.4000crores in his affidavits

He raised hopes in daily wagers by making them sub-contractors

He made them spend crores of rupees

He deceived them after the completion of the works

Now he accumulated crores of rupees after deceiving the sub-contractors

When he won previous elections nothing had been done for the development of Chevella

He will do nothing if he gets elected

Now his followers are threatening the 'Netidhatri'

They are giving warnings of attack

Don't utilize the services of youth for your selfish political goals

Already he deceived a number of people in the name of business

'Netidhatri' never hesitates to go forward for the cause of justice for the victims

Warnings are not new for 'Netidhatri'

In previous 'Netidhatri' never left those culprits indulged in fraudulent activities

-'Netidhatri' never turned back foot in the struggle for justice for victims

-Even now 'Netidhatri' moves forward in favor of victims

-Stop 'warnings' make justice to victims and accept your faults

HYDERBAD,NETIDHATHRI

'Netidhatri' always writes the facts. It never stood in favor of falsehood. That is the genuine nature of 'Netidhatri'. For some days 'Netidhatri' has continuously been publishing on the fraudulent activities of Konda Visweswar Reddy who is now contesting from Chevella Parliament constituency. In these stories 'Netidhatri' only details how the lives of victims turned into measurable conditions with the acts of Konda Vesweswar Reddy. There is no necessity for 'Netidhatri' to write anti-stories against him. 'Netidhatri' mainly exposed, with the support power how he had deceived the victims, how he en-cashed the weakness of the victims and made them spend crores of rupees and turned their lives into Topsy Turvey. All these are facts that don't like him causing anger against 'Netidhatri' and resorting to giving warnings against such writings through his followers. They are giving messages and warnings. Even on the telephone, they continue to threaten 'Netidhatri'. Such type of threat is not new to 'Netidhatri'. Since its launch, such types of experiences have become very common for this 'Netidhatri'. It stood against such threats exposed frauds and corrupt practices and demanded justice for the victims. Nobody can sustain the spark of the fire of 'Netidhatri'. Not able to withstand the powerful facts those exposed by Netidhatri, Konda Visweswar Reddy instigated his followers against it. Like that, he is committing another mistake. This is not the right way for him but 'Netidhatri' wants him to make justice to those who faced injustice from him. 'Netidhatri' always stands in favor of the victims. It never goes to rest till justice is received by those innocent people. Till then the struggle continues.

Can Konda Visweswar Reddy acknowledge his unfair attitude towards the number of people? Is it, not fact that in the name of the company 'Everest,' he concealed those who came for MishanBhagiratha's works? Is it not the fact that he assured them to transform into sub-contra ctors? Can he hide the fact that the encouragement given him caused them to spend crores of rupees and complete the work within the scheduled time? The crores of rupees worth of bills not paid so far, even those paid in the form of cheques had been bounced! How can he support himself in these mischievous activities? After that when sub-contractors began to ask about bill payments and raise cheque bounce issues, he threatened them not to appear before him once again. Not only that he also gave warnings to his goons and drove out them of the place. On one single night, Konda sent hundreds of people to Husnabad to threaten those sub-contractors. Due to his acts the entire life of Balasubbaiah was ruined. While work was going on, one person died at the work site but Konda never bothered about him and did not take any steps to save the deceased family. Just sent back the dead body and kept quiet. 'Netidhatri' has the list of people who suffered at the hands of Konda Visweswar Reddy. It is the primary responsibility of the press to expose such fraudulent activities of leaders and make enlighten the people against electing them. Now 'Netidhatri' has been fulfilling its responsibility. In 2014 Konda was elected as MP from Chevella Constituency. During his tenure, he never bothered about the development of Chevella. If he performed his development activities in the proper way he might have not faced defeat in the 2019 elections. There are several MPs who elected three or four times. Then why this Konda had been rejected by the people without giving it a single chance? After becoming MP, Konda took the incarnation of the contractor and neglected his constituency and people. As MP he plundered whatever he could. As MP relinquishing the service to his constituency is it fair for him to take up Mission Bhagiratha works? What answer can he give to this question posed by the people?

Finally, after defeat, he realized the fact about the importance of power. There is no fault for wanting power again. During this defeated period, how many villages you have visited in this constituency? Why? Why don't you have adopted a single village for development? Do you have spent even one crore for this purpose? During this election, you have shown Rs. 4 crore worth of properties in your affidavit. It is doubtful if your re-entry into these politics is really for service to people or to increase your business activities. Even if you are a man of has crores of worth in business activities, now you are begging votes from people. This is the real greatness of democracy. Nobody can believe that your entry into politics for service activities. Speaking to develop yourself in business you have opted for politics. Every time you change party and contest in elections means you have no ideological base or belief but to protect and expand your business. Now the real motto of your contest election has been understood well by people. This is the reason for you constantly face questions from people.

People are well aware of the mischief activities of Konda Viswswar Reddy. If Konda wanted to do the Mission Bhagirathaworks he might have taken up them in Chevella constituency itself. Even being MP he never took these works in Chevella. If he had taken these works here, people might have well understood Konda for his work. He did not do that and did not even give the sub-contract works to his followers. If have taken the works in Chevella, local people might have got work for their livelihood. Why he has not done that? He knows well that if he takes up the work indulging in fraudulent activities, they will be known to the people causing damage to his reputation and this may lead to bad effect on his political future. This was the reason behind his choice of Siddipet district. There he deceived the people with his sweet words. Konda is always involved in fraudulent activities to accumulate more and more wealth but speaks ethics outside. Balasubbaiah who borrowed money for this contract works. Now his total dues have gone up to Rs. 5 crore along with interest. Till now Konda has not paid a single rupee for his contract work. Konda Visweswar Reddy has a history of deceiving the people in Telangana. He never has done a favor to those who believed him, but his wealth every day grew like a mountain. For five years he did not have any work. If elected in these elections, definitely he will get work and gain past glory. Again he will indulge in illegal business and leave the problems to the fate of the people. This is what has been said by his political opponents and constituency people.

Scan QR to hear and read this news in our Netidhatri




నేటిధాత్రి
TELUGU DAILY

# "రాజకీయ"! "చదరంగంలో"
# "విజేత ఎవరు"







## 17 ఎంపీ స్థానాల్లో...
## 525 మంది అభ్యర్థులు

- ముగిసిన ఎన్నికల నామినేషన్ల పర్వం
- వంద మంది నామినేషన్లు ఉపసంహరణ
- అత్యధికంగా మల్కాజ్‌గిరిలో విత్‌డ్రా
- క్యాంపెయినింగ్ పై అభ్యర్థుల ఫోకస్
- ఎండలను లెక్క చేయకుండా రోడ్‌షోలు
- రాష్ట్ర వ్యాప్తంగా హోరెత్తుతున్న ప్రచారం

నేటిధాత్రి, స్టేట్‌బ్యూరో:

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నామినేషన్ల పర్వం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణతో కొందరు, పక్కాగా లేని మరికొందరి నామినేషన్లను ఈసీ తిరస్కరించింది. పోటీలో నిలిచిన అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ ను ఎలక్షన్ ఆఫీసర్లు ప్రకటించారు. ఎన్నికల బరిలో 525 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ తుది ప్రకటన చేసింది. నామినేషన్ పరిశీలన తేదీ వరకు ఎన్నికల బరిలో 625 మంది ఉండగా.. విత్‌డ్రా చివరి తేదీ ముగిసేసరికి రాష్ట్రవ్యాప్తంగా వందమంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు ఈసీ ప్రకటించింది. మే- 13న ఒకే విడతలో తెలంగాణ లోక్‌సభ పోలింగ్.. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. తెలంగాణలో గతం కంటే ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల తేదీ ముగిసే నాటికి 893 మంది అభ్యర్థులు 1,488 సెట్ల నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల పరిశీలన తరువాత 17 పార్లమెంటు స్థానాలకు గాను 625 మంది నామినేషన్లను ఎన్నికల కమిషన్ ఆమోదించింది. 268 మంది నామినేషన్లను తిరస్కరించింది ఈసీ. అత్యధికంగా మల్కాజిగిరి పార్లమెంటు సెగ్మెంట్లో 77 మంది ఇండిపెండెంట్?అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు ఈసీ తావిచ్చింది.

### ఏయే స్థానంలో ఎంత మంది..?

ఆదిలాబాద్ పార్లమెంట్ బరిలో 12 మంది, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లో 42 మంది, కరీంనగర్ ఎంపీ బరిలో 28 మంది, నిజామాబాద్ ఎంపీ బరిలో 29 మంది, జహీరాబాద్ పార్లమెంటు బరిలో 19 మంది, మెదక్ పార్లమెంట్ పరిధిలో 44 మంది, మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో 22 మంది, సికింద్రాబాద్ బరిలో 45 మంది, హైదరాబాద్ పార్లమెంట్ బరిలో 30 మంది, చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల బరిలో 43 మంది, మహబూబ్‌నగర్ ఎంపీ బరిలో 31 మంది, నాగర్ కర్నూల్ ఎంపీ బరిలో 19 మంది, నల్గొండ ఎంపీ బరిలో 22 మంది, భువనగిరి ఎంపీ బరిలో 39 మంది, వరంగల్ ఎంపీ బరిలో 42 మంది, మహబూబాబాద్ బరిలో 23 మంది, ఖమ్మం బరిలో 35 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎలక్షన్?కమిషన్?ప్రకటించింది.

### వంద మంది విత్ డ్రా..

రాష్ట్రవ్యాప్తంగా 17 పార్లమెంటు సెగ్మెంట్లలో కలిపి వంద మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఈసీ తెలిపింది. అత్యధికంగా మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో 15 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరణ చేసుకోగా, అత్యల్పంగా సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఒక్కరు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో 12 మంది, నల్గొండ మెదక్ లలో 9 మంది, పెద్దపల్లి, జహీరాబాద్ ఏడుగురు, ఖమ్మం వరంగల్ ఆరుగురు, కరీంనగర్ ఐదుగురు, మహబూబ్‌నగర్‌లో నలుగురు, నిజామాబాద్ చేవెళ్లలో ముగ్గురు, నాగర్ కర్నూల్ మహబూబాబాద్ లలో ఇద్దరు, సికింద్రాబాద్ ఆదిలాబాద్ లో ఒక్కరి చొప్పున తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారులు పేర్కొన్నారు.








### ఎండలను లెక్క చేయకుండా ప్రచారం..

నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో ఇక పూర్తి స్థాయిలో ప్రచారంపైనే ఫోకస్ అభ్యర్థులు పెట్టనున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు క్యాంపెయిన్ కొనసాగిస్తున్నారు. మండే ఎండలను కూడా లెక్క చేయకుండా ప్రచారంలో దూసుకెళుతున్నారు. గెలుపు కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎన్నికల నిర్వహణ కోసం అధికార యంత్రాంగం కూడా సమాయత్తమవుతోంది. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎన్నికల అధికారులు శిక్షణ ఇచ్చారు. మరోవైపు అటు పోలీసులు కూడా సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి పెట్టారు.




## "చేవెళ్ల".. "చరిష్మా"
## చూపేదెవరో?

- ఊపందుకున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం
- పోటా పోటీగా జనాల్లోకి వెళ్తున్న ప్రధాన పార్టీలు
- 100 రోజుల పాలన రెఫరెండం అంటున్న కాంగ్రెస్
- సిట్టింగ్ పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ ప్లాన్?
- ప్రధాని నరేంద్ర మోడీ ఇమేజ్‌ని నమ్ముకున్న బీజేపీ
- క్షేత్రస్థాయిలో రంజిత్?రెడ్డికే జై కొడుతున్న జనం

"నేటిధాత్రి", బ్యూరో:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు పోటాపోటాగా జనాల్లోకి వెళ్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ 100 రోజుల పాలనే తమకు రెఫరెండం అంటుండగా.. బీఆర్ఎస్ మాత్రం మూడు నెలల్లోనే కాంగ్రెస్ విఫలమైందని ప్రచారం చేస్తోంది. ఇక బీజేపీ ప్రధాని మోడీ ఇమేజ్‌నే నమ్ముకుంది. కేంద్ర పథకాలతో పాటు అయోధ్య రామమందిరం నిర్మాణం లాంటి అంశాలను జనాల్లోకి తీసుకెళ్తోంది. అయితే గెలుపుపై ఎవరి ధీమా వారికి ఉన్నా.. చేవెళ్ల ఓటర్లు ఎటు వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.

### 2008లో చేవెళ్ల పార్లమెంట్ ఏర్పాటు..

డీలిమిటేషన్‌లో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం 2008లో ఏర్పాటైంది. ఈ సెగ్మెంట్ పరిధిలోని చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, తాండూర్, వికారాబాద్, పరిగి అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఇక్కడ 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి, 2014లో బీఆర్ఎస్ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, 2018లో బీఆర్ఎస్ నుంచి జి.రంజిత్ రెడ్డి గెలుపొందారు. అంటే మూడు సార్లు ఎన్నికలు జరిగితే ఒకసారి కాంగ్రెస్, రెండుసార్లు బీఆర్ఎస్ విజయం సాధించాయి.

### బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన రంజిత్ రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందు వరకు బీఆర్ఎస్ అభ్యర్థిగానే ప్రచారంలో ఉన్న సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. వాస్తవానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?రంజిత్‌రెడ్డి యే తమ అభ్యర్థి అని ముందుగానే ప్రకటించారు. కానీ ఆయన చివరి నిమిషంలో మాజీ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మారారు. వీరి చేరికపై కేటీఆర్ కూడా తమను నమ్మించి మోసం చేశారని, కేసీఆర్ కాళ్లు మొక్కినా మళ్లీ పార్టీలోకి తీసుకోమని కామెంట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మాజీ జడ్పీ చైర్మన్, బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు ఎంపీ టికెట్ ఇచ్చారు.

### గెలుపుపై కాంగ్రెస్ ధీమా

చేవెళ్ల పార్లమెంట్‌పరిధిలో 7 నియోజకవర్గాలుండగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగింటిలో బీఆర్ఎస్, మూడింటి (తాండూరు, పరిగి, వికారాబాద్)లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఓడిన స్థానాలు కూడా స్వల్ప మెజార్టీతో మిస్సయ్యాయి. చేవెళ్లలో పార్టీ అభ్యర్థి కేవలం 264 ఓట్లతో ఓడిపోయారు. అయితే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం, సిట్టింగ్ ఎంపీ అభ్యర్థిగా ఉండడంపై ఆ పార్టీ నేతలు గెలుపుపై ధీమా పెట్టుకున్నారు. అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి చేవెళ్ల ఇన్‌చార్జిగా ఉండడం కలిసొచ్చే అంశం. 100 రోజుల పాలనే తమ పార్టీ రెఫరెండం అని, ఇప్పటికే 5 గ్యారంటీలు అమలు చేశామని, పంద్రాగస్టులోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు.

### లోకల్ సెంటిమెంట్ కలిసొచ్చేనా...?

బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచారు. తర్వాత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత బీజేపీలో చేరారు. ప్రస్తుతం ప్రచారంలో దూసుకుపోతున్న ఆయన లోకల్ సెంటిమెంట్, ప్రధాని మోడీ ఇమేజ్‌నే నమ్ముకున్నారు. ముఖ్యంగా మోడీ హయాంలో నిర్మించిన అయోధ్య రామమందిరం, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దుతో పాటు ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మయోజన లాంటి పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నారు. అయితే పార్లమెంట్ పరిధిలో బీజేపీ ఒక్క అసెంబ్లీ స్థానంలోనూ గెలకవపోవడం కొంత మైనస్‌గా మారింది. అయిప్పటికీ లోకల్ క్యాండిడేట్ కావడంతో పార్టీలకు అతీతంగా ఆయనకు కొందరు కీలక నేతలు సహకరిస్తున్నట్లు సమాచారం. ఎలాగూ బీజేపీ కట్టర్ క్యాడర్ గట్టిగానే ప్రచారం చేస్తోంది.

### బీసీ ఎజెండాతో బీఆర్ఎస్

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ మాత్రం బీసీ సెంటిమెంట్‌ను నమ్ముకుంది. పార్టీ సిట్టింగ్ ఎంపీ హ్యాండ్ ఇవ్వడంతో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బీసీ నేత, ఉమ్మడి జిల్లాకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు టికెట్ ఇచ్చారు. ఇటీవల చేవెళ్లలో జరిగిన ఎన్నికల సభలో కేసీఆర్ కూడా బీసీ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేలా మాట్లాడారు. బీసీ నేతను టికెట్ ఇచ్చినం.. బీసీలు చైతన్యం చూపాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ కామెంట్లపై పెద్ద ఎత్తున చర్చ కూడా జరిగింది. ఈ సెగ్మెంట్‌లో నాలుగు చోట్ల(మహేశ్వరం, రాజేంద్ర నగర్, చేవెళ్ల, శేరిలింగంపల్లి) బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. అయితే సీనియర్ నాయకులు చాలా వరకు కాంగ్రెస్‌లో చేరడం మైనస్ గా మారింది. అయిన్పటికీ తమ క్యాడర్ ఎక్కడికీ పోలేదని తామే గెలుస్తామని ఎమ్మెల్యేలు దీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, 100 రోజుల్లో అమలు చేస్తామన్న 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రధానంగా కరెంట్ కోతలు, కరువు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంట్.. ఆయన పదవి దిగిపోగానే ఎక్కడికి పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.



## చేవెళ్లలో "ఎవరిది గెలుపు"..

"ఎవరిది ఓటమి" పై అభ్యర్థుల పూర్తి బలాబలాలతో, ప్రజలు ఎటువైపు ఉన్నారు అన్న ఆధారాలతో..

నేటిధాత్రి
TELUGU DAILY

త్వరలో ఎక్స్ క్లూజివ్ స్టోరీ మీ "నేటిధాత్రి"లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



గురువారం 1-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 28 రూ॥ 6.00


## వైద్యశాఖలో "అవినీతి జలగలు"-ఎపిసోడ్-3

# ఆ అవినీతి అధికారిని నేనే!?

### తనకు తానే ప్రకటించుకున్న ఆ జిల్లా వైద్యాధికారి?



మంత్రి గారు వైద్య శాఖను ప్రక్షాళన చేయండి?

### వైద్య శాఖలో అవినీతి అధికారులను మంత్రి ఉపేక్షిస్తున్నారా? అన్న ప్రశ్నకు తావివ్వకండి!

- తెలంగాణలో అందరికీ డిప్యూటేషన్లు రద్దైనా..శిరీషకు మాత్రమే ఎందుకు రద్దు కాలేదు?
- అవినీతి అధికారిపై చర్యలు తీసుకోలేనంత బిజీ డిహెచ్ కు ఏముంది?
- కనీసం విచారణకు ఆదేశించే సమయం ఎందుకు లేకుండా పోతోంది?
- ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వం అబాసుపాలయ్యేది?
- ఏళ్ల తరబడి తిష్ట వేసిన వారిని కదిలించండి?




### ఆవేశంలో నేటిధాత్రికి లీగల్ నోటీసులు పంపి ఇరుక్కుపోయింది?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- అవినీతి ఆపండి అంటే నేటిధాత్రికి లీగల్ నోటీసులా?
- నేటిధాత్రి చెప్పింది ఒక ఉన్నతాధికారి..అని మాత్రమే చెప్పింది?
- కానీ ప్రధాన అధికారి ఉలికిపాటుతో స్పందించింది?

### వ్యాపారాల పేరుతో ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న వారినుంచి ...తిన్నది కక్కించండి!

- ప్రైవేటు క్లినిక్‌లు పెట్టి ప్రజలను దోచేస్తున్నారు చూడండి?
- వైద్య సేవలు వదిలేసి వ్యాపారాలు చేస్తున్న వారిపై దృష్టి పెట్టండి.






- అమాత్యా...! కొందరు అధికారులు ఆరోగ్య శాఖను భ్రష్టు పట్టిస్తున్నారు?
- ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు?
- డిప్యూటేషన్ల రద్దు ఆదేశాలు ఉల్లంఘిస్తున్నారు?
- కులాన్ని అడ్డు పెట్టుకొని కుర్చీలలో తిష్ట వేసుకుంటున్నారు!
- వార్తలు రాసిన మీడియా మీద చిర్రుబుర్రులాడుతున్నారు!
- గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న ఆ అధికారి!
- డిప్యూటేషన్ ఆపుకొని మరీ కొలువు వెలగబెడుతోంది?
- ఎమ్మెల్యేల మద్దతుతో డిప్యూటేషన్ ఆపుకున్నది?



### రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి అధికారులను "మంత్రి పొంగులేటి" ఏరివేస్తున్నారు

- ఆ విషయం తేల్చడానికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సమయం లేదట!
- విచారణకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సమయం కావాలట?
- ఒక ప్రభుత్వ అధికారి మీడియాకు లీగల్ నోటీసు పంపాలంటే పై అధికారి అనుమతి తప్పని సరి?
- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అలాంటి అనుమతి ఏదైనా ఇచ్చారా?





- ఇలాంటి వైద్యాధికారుల మూలంగా బదనాం అయ్యేది ప్రభుత్వమే!
- విమర్శల పాలయ్యేది వైద్య మంత్రిత్వ శాఖనే?
- ఆమె వెనుక వున్న పెద్దలెవరు?
- ప్రజా పాలనలో వైద్య శాఖలో అవినీతి అధికారులకు పెద్ద పీటలా?

హైదరాబాద్,నేటిధాత్రి:

గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లే వుంది. చట్టం ఎవరికీ చుట్టంకాదు. అందులోనూ అవినీతి అధికారులకు అసలే కాదు. అన్యాయం చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదు. పరపతితో కొంత కాలం చట్టం చుట్టంలా కనిపించినా, న్యాయ స్థానంలో తీర్పుతో నీళ్లేమిటో..పాలేమిటో నిజానిజాలు తేలిపోతాయి. అవినీతి బైట పడుతుంది. అయినా ఇక్కడ ముందు చెప్పుకోవాల్సిన విషయం ఒకటుంది. నేటిధాత్రి రాసిన వార్త కథనం ఏదో కట్టు కథ కాదు. పిట్ట కథ అంతకన్నా కాదు. ప్రజలు పన్నుల నుంచి జీతాలు తీసుకుంటూ, ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై రాసిన వార్త. ఆ వార్తను సంబంధిత అధికారి జీర్ణించుకోలేకపోతే, అసలు పొరపాటే చేయకుండా వుండాలి. అవినీతికి పాల్పడకుండా వుండాలి? ఇక్కడ మరో ముఖ్యమైన విషయం. ఆ వార్తలో ఎక్కడా జిల్లా ముఖ్య వైద్యాధికారి అన్న పదం లేదు. జిల్లాలో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
1-05-2024 బుధవారం

## అంతర్జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్న కళాకారుడు




ముత్తారం, నేటిధాత్రి: ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ సింగరేణి కార్మికుడు, కళాకారుడు అంతర్జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నాడు. ఏప్రిల్ 29.2024 సోమవారం రోజున అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా స్నేహ ఆర్ట్స్ అకాడమీ వారు సౌత్ గోవాలో నేషనల్ ఐకాన్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. మండల రమేష్ అంతర్జాతీయ ఐకాన్ అవార్డుకు ఎంపికైనందున డిప్యూటీ మేయర్ శ్రీబాబు చేతుల మీదుగా అంతర్జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నారు. మండలంలోని ప్రజలు, నాయకులు, అధికారులు మండల రమేష్ ను అభినందించారు.

# పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన బీసీ గురుకుల విద్యార్థులు



హైదరాబాద్, నేటిధాత్రి:

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో( 10అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారు. బీసీ గురుకుల విద్యార్థులు 98.25 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర సగటు కంటే 6.94 ఎక్కువ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 261 పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయగా 153 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 391 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ ఏడాది 17,845 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా వారిలో 17,533 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో 8,853 మంది బాలికలు, 8,680 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణ



గణపురం, నేటిధాత్రి:

గణపురం మండల కేంద్రంలో ఇటీవలే బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందిన కొలెపాక రాజు కుటుంబాన్ని పరామర్శి ంచి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేసి వారి అక్క కొలెపాక అన్నపూర్ణ వారి కుటుంబ సభ్యులు కొలెపాక శంకర్ కు 25 కేజీల బియ్యం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయాన్ని అందించిన ఇంజపెల్లి సందీప్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఇంజపెల్లి రవికుమార్ చిలువేరు దయాకర్ మంద మహేష్ ఎండి సైదు ఎండి మౌలా పాల్గొన్నారు

## 10వ తరగతి ఫలితాలలో మెరిసిన విద్యా కుసుమం



మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెక్క కవిత–అశోక్ దంపతుల ఏకైక కుమార్తె మంగళవారం వెలువడిన 10వ తరగతి ఫలితాలలో రాణించింది. చెక్క బిందుశ్రీ పెద్దపల్లి జిల్లాలో చదివింది. తన తల్లిదండ్రులు చెక్క కవిత–అశోక్ దంపతుల కోరిక మేరకు ఉన్నత చదువులను చదవాలనే ఆకాంక్ష మేరకు కష్టపడి చదివి 10లో రాణించింది. మరింత ఉన్నత చదువులను చదివి, ఉన్నతమైన స్థానంలో రాణించి తన తల్లిదండ్రుల ఆశయాలను నిర్వహించే దిశగా దివ్యశ్రీ కోరుకుంటుంది. తమ కూతురు మంచి మార్కులను సాధించినందుకు తల్లిదండ్రులు గర్వపడుతున్నారు.

## మేరుగు మురళి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి ఎమ్మెల్యే



వెల్గటూర్, నేటిధాత్రి:

వెల్గటూర్ మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ మేరుగు మురళీ గౌడ్ తండ్రి చిలుకలయ్య గౌడ్ , అనారోగ్యంతో మృతి చెందగా,విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ,ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి,వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి వెంట పీసీసీ కార్య వర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలెందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పీఎస్ ఆర్ , కేడిసీసీ బ్యాంక్ మాజి డైరెక్టర్ పోనుగోటి రామ్మోహన్ రావు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష

♦2000 రూపాయల జరిమానా



రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య అనే వ్యక్తి మృతికి కారణం అయిన రంగు నాగరాజు అనే వ్యక్తికి సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గారు 05 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 2000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన రంగు నాగరాజు తేదీ 27 జులై 2020 రోజున పెంపుడు కుక్క, అంజయ్య ఇంటి ముందట మూత్ర విసర్జన చేయడంతో బొమ్మెర అంజయ్య అభ్య%శీ%తరం వ్యక్తం చేయగా ఇరువురి మధ్య గొడవ జరిగి దీంతో అగ్రహించిన నాగరాజు అంజయ్యపై దాడి చేయగా స్పృహ కోల్పోయాడు. అప్పటికే గుండె జబ్బుతో బాధ పడుతున్న అంజయ్యని దవాఖానకి తరలిస్తుండగా దారిమధ్యలో చనిపోయాడు. దీంతో అంజయ్య కుమారుడు భీంచంద్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ. వెంకటకృష్ణ కేసు నమోదు చేసి, అప్పటి సీ.ఐ బన్సిలాల్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా అప్పటి,ప్రస్తుతం సి. ఎమ్.ఎస్ లు శ్రీకాంత్, రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సి. ఎమ్.ఎస్ కానిస్టేబుల్ నరేందర్ లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశ పెట్టారు. పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రంగు నాగరాజుకు 05 సంవత్సరాల జైలు శిక్ష ,2000 రూపాయల జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి ఎంపీగా మేకల సుమన్ గారిని గెలిపించండి



గణపురం, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకల సుమన్ గారి చెప్పుల గుర్తుపై గణపురం మండలం ప్రజలందరూ, ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తమసొంత జాగిరైనట్టు10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ అరాచకాలను , భారతరాజ్యాంగాన్నిమారుస్తామంటున్న బిజెపి, ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ,ఎస్టీల పార్టీ ధర్మ సమాజ్ పార్టీ చెప్పుల గుర్తుపై ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మేకల సుమన్ నుగెలిపించాలని కోరారు. 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ ,ఎస్టీ ప్రజల పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని ఏడు శాతం లేనీ వెలమరెడ్డి ఆధిపత్య పార్టీలే బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలనీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు జిల్లా ప్రధాన కార్యదర్శి, కండె రవి ఉపాధ్యక్షులు కోగిల జితేందర్ ,కార్యదర్శి పోనగంటి సతీష్, చెన్నూరి నరసింహ విక్రమ్ ,సాగర్ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకే ఓటేద్దాం..కాంగ్రెస్ పార్టీ నే గెలిపిద్దాం



కూకట్పల్లి, నేటిధాత్రి:

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తర పున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపిం చుకో వడానికి 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రె స్ పార్టీ నాయకు లతో కలిసి డివిజన్ పరిధిలోని కేటీఆర్ నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇం టింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యా యంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాల ని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పా ర్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి కి మీ అ మూల్యమైన ఓటు వేసి గెలిపిం చాలని ప్రజలను కోరారు కార్యక్రమంలో యువనే త దొడ్ల రామకృష్ణ గౌడ్,సమ్మారెడ్డి,భాస్క ర్,షౌకత్ అలీ మున్నా,సయ్యద్,సంగ మేష్,అగ్రవాసు, యాదగిరి, జనార్దన్.శ్రీనివాస్, కరుణాకర్,మహేష్,ఫారూఖ్,ఖలీ మ్,వాలి నాగేశ్వరరావు,సత్యనారాయ ణ,రాజు,బాలస్వామిసాగర్,సన్యాసి రావు,రాజు,రాజ్యలక్ష్మి,పుట్టందేవి,శ్యా మల,కృష్ణవేణి,సరిత,పర్వీన్,అను రాధ,పద్మావతి నికత్ ఫాతిమా, యస్మీద్, మహముదా,రాజేశ్వరి, మకాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అనుబంధ బస్తి కమిటీ సభ్యులు,పార్టీ శ్రేణులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామల మల్లేశం మరణం కార్మిక లోకానికి సిపిఐ పార్టీకి తీరని లోటు

➤సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకట్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):

ఇటీవల ఆరోగ్యంతో బాధపడుతూ మరణించిన సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ సామల మల్లేశం కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి కలిసి ఓదార్చారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ కామ్రేడ్ సామల మల్లేశం మరణం సిపిఐ పార్టీకి కార్మిక లోకానికి తీరని లోటు అన్నారు. రాయిని చెరువులో వేలాది మంది ప్రజలను సమీకరించి ఇళ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటం కొనసాగించి వేలాది మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. ఈ వాడకు తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి పేరును బి వై నగర్ గా నామకరణం చేయడంలో సామల మల్లేశం ఎంతో విశ్వాసంతో దృఢమైన సంకల్పంతో పోరాడారన్నారు. సిరిసిల్ల అంటేనే పారిశ్రామిక రంగంగా బీడీ పరిశ్రమ పవర్లూమ్ పరిశ్రమ అనుబంధముతో లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నటువంటి కార్మిక వర్గానికి మూడు దశాబ్దాలుగా కార్మికుల కోసం పోరాటం చేశాడన్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలోనూ బీడీ కార్మికులను పోరాటాలలో సమీకరించి తమ హక్కుల కోసం పోరాటం చేయడంలో గొప్ప పోరాట కార్మికవర్గ నాయకుడిగా కార్మిక వర్గం ముందు నిలబడ్డాడని, అక్రమ కేసులు జైలు జీవితాలను అనుభవించినటువంటి మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ సామల మల్లేశం అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం కార్మిక వర్గానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అభినందనలు తెలియజేసిన విద్యాధికారి

➤పదవ తరగతి పరీక్షల్లో మండల్ టాపర్ గా నిలిచిన నస్కల్ విద్యార్థి



నిజాంపేట, నేటిదాత్రి:

గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసింది.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ నిజాంపేట మండల వ్యాప్తంగా గవర్నమెంట్ పాఠశాలకు సంబంధించి అత్యధిక మార్కులు సాధించినటువంటి జెడ్ పి హెచ్ ఎస్ నస్కల్ విద్యార్థి 9.7 జిపిఏ వై. సుదిష్ణకు అభినందనలు తెలిపారు అలాగే మండల వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 99% గా ఉన్నది అన్నారు. మండల వ్యాప్తంగా పరీక్షకు హాజరైన బాలుర సంఖ్య 108, బాలికల సంఖ్య 87 ఉంది అని ఆయన తెలిపారు అలాగే 100% ఉత్తీర్ణత సాధించినటువంటి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు

# మేడే ను జయప్రదం చేయండి

♦బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు పిలుపు



కొల్చారం,(మెదక్) నేటిధాత్రి:

భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే 138 వ మేడే ఉత్సవాలను కార్మిక లోకం జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ మరియు బిజెపి అవలంబిస్తున్నాయని అన్నారు. బిజెపి 44 లేబర్ కోడ్ లను 4 చట్టాలుగా మార్చి కార్మికుల నడ్డి విరిచి, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీ లను తిరస్కరించి. లోక్ సభ ఎన్నికల్లో కార్మిక లోకం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. మే 1న ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ లో కేటీఆర్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి కార్మికులు బిఆర్ టి యు నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో సాబీర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
01-05-2024 బుధవారం



## ఐకేపి సిబ్బందిని పరామర్శించిన ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నడికూడ ఐకేపి సిసీ కుమార స్వామి గ్యాస్ట్రిక్ సమస్యతో పరకాల ప్రభుత్వ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు.అది తెలుసుకున్న పరకాల యంపిడిఓ పెద్ది ఆంజనేయులు వెళ్లి వారిని పరామర్శించి ఆర్.యం.ఓతో మాట్లాడి సరియైన చికిత్స చేయవలసినదిగా చెప్పడం జరిగింది.అతనికి ఎలాంటి ఇబ్బంది లేదని గతంలో హార్ట్ స్టంట్ ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సలహా ఇచ్చారని తెలిపారు.ఏలాంటి అవసరమైనా సంప్రదించాలని కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల



ఏపియం క్రాంతి,ఏపిఓ ఇందిర,నడికుడ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంజన్ ఆయిల్‌ను తలపిస్తున్న వంట నూనెలు

➤వాడిన నూనె పదే పదే వాడటం వల్ల క్యాన్సర్,గుండెజబ్బులకు దారి
➤ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్న వ్యాపారస్థులు

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో మిర్చి బజ్జి బండ్ల వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటలు ఆడుతున్నారు.వాళ్ళు వాడుతున్న నూనెను చూస్తే ఆచర్యపోవాల్సిందే అది నూనెనా లేక వాహనాలలో వాడే ఇంజన్ ఆయిల్ నా అని మనకే సందేహం కలిగేలా ఉంటుంది.పరకాల పట్టనానికి పరిసర ప్రాంత ప్రజలు సాయకాలం పూట సరదాగా స్నేహితులతో,చిన్నపిల్లలతో గడపడానికి రోడ్డుకు వచ్చి ఏదో ఒకటి తినాలని ఆశతో మిర్చి బండిలా దగ్గరకు వెళ్లి ఇష్టంగా ఎగ్ బజ్జిలు, మిర్చి బజ్జిలు తింటుటారు అయితే ఇక్కడే వచ్చింది పెద్ద చిక్కు తోపుడు బండ్లపైన బజ్జిలు చేసే వ్యక్తులు ఏ మాత్రం పరిశుభ్రత పాటించకుండా ఒక్క రోజు వాడగానే మార్చే నూనెను రోజుకి రోజు మార్చకుండా వాడిన నూనెనే దాదాపు వారం కుదిరితే నెల రోజులు తేర్చి తేర్చి వాడుతు



జనాల ప్రాణాలతో చాలగాటలాడుతున్నారు.ఎవరైనా ఏంటీ ఇది అని అడిగితే మీరు ఇచ్చే వాటికి ఇంతకంటే మంచినూనె వాడాలా అని అంటున్నారంట నూనె ఎక్కువరోజులు వాడటం ద్వారా క్యాన్సర్,కొలస్ట్రాల్ పెరిగి గుండెజబ్బులు ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాన్ని చేసుకోవాలన్నా నెపంతో నాశిరకం నూనెలను విక్రయించి వాడుతున్నారు. సంబంధిత ఫుడ్ అధికారులు పట్టించుకొని వ్యాపారస్థుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యలను కాపాడాలని కోరుకుంటున్నారు.

# మీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే ఒక మోసగాడు

**జనగామ జిల్లా, నేటిధాత్రి :**
ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో మరియు నెల్లుట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గెలుపు కోసం ఇంత పెద్ద ఎత్తున కొలటాలు, దప్పులతో స్వాగతం పలికిన మహిళలకు,కార్యకర్తలు దన్యవాదాలు. ఆయన మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే అతను పదవుల కోసం పార్టీలు మారిండు. దళితులకు ఎదగకుండా మోసం చేసిన నాయకుడు కడియం శ్రీహరి. కేసీఆర్ నమ్మి కడియం శ్రీహరి కూతురు కావ్య కి ఎంపి టిక్కెట్ ఇస్తే కేసీఆర్‌ని వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీకి ఎందుకు వెళ్లాడో ప్రజలకు సమాదానం చెప్పాలి. పదే పదే నేను కబ్జాలు చేశాను అని అంటుండు కదా. నేను భూములు కబ్జాలు చేసినట్టు నిరూపిస్తే నేను దీనికైనా సిద్ధం. వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ దళిత నాయకుల సీటు లాక్కుంది నువ్వు కదా? కడియం య్య, పరంజ్యోతి, నమిండ్ల శ్రీనివాస్ లాంటి కష్టపడ్డ నాయకులక సీటు ఎందుకు ఇవ్వలేదు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాల్వలు, చెరువులకు నీళ్లు తేస్తావని నీకు ఓట్లు వేస్తే రైతులను మోసం చేశావు. కేసీఆర్‌కి వెన్నుపోటు పొడిచినట్టే రేపటి రోజున రేవంత్ రెడ్డి కి కూడా వెన్నుపోటు పోడుస్తాడు. దేశ అభివృద్ధి కోసం 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజల కష్ట సుఖాలు తెలిసిన మన నాయకుడు మోడీ. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించిన నాయకుడు మన మోడీ. మత ఘర్షణలు, కుంభకోణాలకు తావు లేకుండా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుంది. దేశం కోసం 18 గంటలు పని చేస్తున్న ఏకైక నాయకుడు మోడీ. వరంగల్ పార్లమెంట్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయం. నన్ను ఆశీర్వదించి గెలిపించండి, లింగాల ఘనపూరం మండలంను అభివృద్ధి చేసి చూపిస్తా.
ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు వెంకట్









కావ్యకు ఏమీ చూసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్‌లో పని చేసిన సిరిపురం ఇందిరా, దొమ్మటి సాంబ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్,బలరాం,సుభాష్,అసెంబ్లీ కన్వీనర్ అంజి రెడ్డి, యుగేందర్ రెడ్డి,సంపత్,విజయ్ రావు, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు గొరిగె సంపత్, సతీష్ చౌదరి, %వీ@రా% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**నర్సంపేట, నేటిధాత్రి :**
దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్రెల్ల బాబు ఆధ్వరంలో మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే దొంతి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బోటికే సంజీవ, మడిపెల్లి చంద్రమౌళి, అపరాధపు కుమారస్వామి, కుసుమ సత్యనారాయ



ణ, ముప్పురపు రవీందర్, శ్రీనివాస్, వేముల రాజుతో పాటు పలువురు చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, సీనియర్ నాయకులు బూర్గు రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలిపాక బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.

## సొంతగూటికి చేరిన 14వ వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్

### గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు బండి వెంకటేష్, గందే అనిత కాంగ్రెస్ పార్టీ వీడి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ లో చేరారు.వారికి పార్టీ కందువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ కొందరి మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశామని అన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పి మండల అధ్యక్షులు..**



మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన బిఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు పెండేల మంహెందర్ ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని 2వ వార్డుకు చెందిన ముత్తినేని శ్రీనివాస్,18 వ వార్డుకు చెందిన కొండ్ర సదానందంలు మంగళవారం మరణించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్,



మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, మెరుగు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లాక్కార్స్ రమేష్, బాణాల శ్రీనివాస్, శ్రీరామోజు మురళి, మహమ్మద్ బాబా, బైరీ మురళి గిరగాని రమేష్, రామగొని శ్రీనివాస్, కొల్లూరి రాజు, గడ్డమీది తిరుమల్, గండి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌గా మామిడి ఇందు 9.5 జీపీఏ

**నడి కూడ, నేటిధాత్రి:**
మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో నడికూ డ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న మామిడి ఇందు 9.5 జిపిఎ సాధించి మండల్ టాపర్‌గా నిలిచింది. ఉన్నత పాఠశాల రాయపర్తి, కంటాత్మకూర్‌లో చదివిన అక్షయ 9 జిపిఎ, వర్షిత్ కుమార్ 9 జిపిఏ సాధించి ద్వితీయ స్థానముగా, ఉన్నత పాఠశాల రాయపర్తిలో చదివిన అక్షయ నందు 8.8 జిపిఎ సాధించి తృతీయ స్థానముగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, వేణుగోపాలస్వామి,శోభారాణి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలతో పోటీపడి మంచి జిపిఏ సాధించడానికి అహర్నిశలు కృషి చేసిన నడికూడ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయ బృందానికి పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకొజ్వాల సతీష్, మండల శాఖ కార్యవర్గము రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు అభినందనలు మరియు కృతజ్ఞతలు, అదేవిధంగా మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## ఛలో రేగొండ....సభకు బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జనజాతర సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు బయలుదేరారు. ఈ జన జాతరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయు చున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి 5000 మంది సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ,అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు మండల యువజన నాయ



కులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేవంత్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టభద్రుల నోటు - మల్లన్న మాట.!

### ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్

**ములుగు జిల్లా, నేటిధాత్రి :**
ఏటూరునాగారం మండల కేంద్రము'లో పట్టభద్రులతో మాట్లాడుతూ..మే 27,నా జరిగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మీ అమ్యూల్యమైనా మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి "తీన్మార్ మల్లన్న' ను" భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే తీన్మార్ మల్లన్న పేద ప్రజల కష్టాలు తెలిసినా వ్యక్తి, నిరుద్యోగుల బాధలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల ఇబ్బందులు చూసిన వ్యక్తిగా, పేద,పిల్లల కష్టసుఖాల్లో అండగా నిలిచి వారికి అన్నితానై ఆసరాగా నిలిచినా వ్యక్తి మల్లన్న అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలు, రాచరిక, నియంత, కుటుంబ పాలనను నిత్యం తన క్యూ న్యూస్ వేదికగా ప్రజలను చైతన్య పరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా నిలిచి అనేకమైనా దాడులు, అరెస్టులు, అక్రమ



కేసులు, వంద రోజుల పై చిలుకు జైలు జీవితం గడిపినా కూడా ఎక్కడ, ఎవరికి లొంగకుండా ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ప్రజల పక్షాన గొంతెత్తు కల్వకుంట్ల కుటుంబ పాలనను అంతం చేసేవరకు వెనకడుగు వేయకుండా ధీరుడిలా పోరాటం చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్ననే అని చెప్పడంలో ఎలాంటి సందేహము లేదు. ఇలాంటి పోరాట పటిమ, ప్రశ్నించేతత్వం ఉన్న తీన్మార్ మల్లన్న'కు మీరంతా అండగా నిలిచి మీ గొంతును చట్టసభల్లో వినిపించి, మీ అభివృద్ధి'యే ధ్యేయంగా పనిచేయాలంటే... రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వాదిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లె రమేష్, సర్వేశ్, విక్రమ్, గౌతమ్, వంశీ, ప్రసాద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రభంజనం

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం శ్రీలత అన్నారు. మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కే వర్షిత 9.5 భాను శ్రీ 9.2 గ్రేడ్ తెలిపారు. మిగితా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.అనంతరం హెచ్ ఎం మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల,శ్రమతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారనిఅన్నారు.విద్యార్థులను,ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వర్షిత 9.5



భాను శ్రీ 9.2 గ్రేడ్

## స్నేహ నగర్ ఎస్.ఆర్. విద్యార్థుల ప్రభంజనం

**హనుమకొండ, నేటిధాత్రి:**
హనుమకొండలోని స్నేహ నగర్‌లో గల ఎస్.ఆర్. పాఠశాల విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్ ఆర్ పాఠశాలల జోనల్ ఇంఛార్జ్ రమశర వన్ అన్నారు. మంగళ వారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్నేహ నగర్ ఎస్. ఆర్ పాఠశాల విద్యార్థులు నలు గురు 10/10 జీపీఏ. సాదించారనివారు ఏ.స్పందన, సి. ఎచ్.రూప కృష్ణ, జి. లిపిక, బి.శాంత,అని తెలిపారు. మిగితా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినారని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల,శ్రమతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని అన్నారు.విద్యార్థులను,ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రచయితల దాడిని ఖండిస్తున్నాం

### జై భీమ్ జిల్లా కన్వీనర్ : తాళ్లపల్లి విజయ్

**హన్మకొండ, నేటిధాత్రి:**
భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన ,స్వేచ్ఛపై దేశవ్యాప్తంగా మాట్లాడుతున్న కవులు ,కళాకారులు ,మేధావులు ,రచయితలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తు ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, రచయితలు, ప్రజల యొక్క హక్కులను కాపాడడం కోసం తమ యొక్క వానిని వినిపిస్తున్నారు, కానీ అది నచ్చని మతోన్మాదములు దాడులకు తెగబడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు, కాకతీయ యూనివర్సిటీలో జరిగిన సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్న క్రమంలో అక్కడికి ఏబీవీపీ మరియు కొందరు మతోన్మాలను శక్తులు ప్రవేశించి సభను అడ్డుకొని అందులో పాల్గొన్న వక్తలపై దాడి చేయడం సిగ్గుచేటు అని మండిప డ్డారు. బిజెపి అధికారం వచ్చిన తర్వాత దళితులపై ముస్లింస్‌పై, క్రిస్టియన్ స్పై



,రైతులపై, కార్మికులపై, దాడులకు ఉసిగొలుపుతుంది .దేశ సంపదను మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పి ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల అందర్నీ మోసం చేస్తుంది. భాజపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన వారిని దేశద్రోహులుగా, అర్బన్ నక్సల్స్‌గా ,చిత్రీకరించి దాడులకు తెగబడుతుంది. కొందరు దళిత నాయకులు అని పేరు చెప్పుకుంటూ ఇట్టి విషయాలుపై ఖండించకుండా వారి యొక్క వ్యక్తిగత స్వలాభం కోసం మతోన్మాదులతో చేతులు కలుపుతూ దళిత వర్గాలపై దాడులకు పూరి గెలుపుతున్నారు,వారికి త్వరలో బుద్ధి చెప్పి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జై భీమ్ జిల్లా బాధ్యులు ఇల్లందుల భాస్కర్ ,రాస మల్ల రూపాస్, ప్రదీప్, మధు ,పవన్ ,వీరన్న ,చంద్రమౌళి ,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బూత్ కార్యకర్తలు, కన్వీనర్ల సమావేశం

**ఐనవోలు, నేటిధాత్రి :** వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారల భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం అయినవోలు మండలం బూత్ కార్యకర్తల కన్వీనర్ల సమావేశం మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు శేఖర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ ఎల్ డి ఎం ఆర్ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి డాక్టర్ పులి అనిల్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిరెడ్డి రాజిరెడ్డి తిరుపతి కాంటెస్ట్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి ఎంపీపీ మధుమతి రావు టిపిసిసి సెక్రెటరీ బండి సుధాకర్ గౌడ్ టిపిసిసి సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు ఎలీషచందర్ రెడ్డి ఎంపీటీసీ కల్పనా మధుకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగల భాస్కర్ ఇల్లందుల సారయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు పోలింగ్ బూత్ కన్వీనర్లు ఏజెంట్లు జడ్పిటిసిలు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కార్యకర్తలు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు.

## ఇంటింటి ప్రచారంలో కొండేటి శ్రీధర్

**వరంగల్ జిల్లా , నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ 43వ డివిజన్లలోని 157వ బూత్‌లో డివిజన్ అధ్యక్షులు మళ్ళాడీ రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనీ ఇంటింటికీ తిరిగి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ అరూరి రమేష్ గెలుపుకై కరపత్రాలు పంపిణీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించిన మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా



నాయకులు బన్న ప్రభాకర్, మైదం వీరాస్వామి డివిజన్ నాయకులు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు..

# తెలంగాణలో మళ్లీ కేసీఆర్‌దే హవా

**సూర్యాపేట, నేటిధాత్రి :**
తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ÷రిళిటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల
డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తథ్యం అన్నారు.



# కాంగ్రెస్‌ను ఓడగొట్టి బుద్ధి చెప్పాలె

- ఓటు అడగడానికి వస్తె చేపుళ్ళు పట్టాలి.
- అవ్వా, తాతలకు పింఛన్లు ఇవ్వడం లేదు.
- రైతు బంధు 15 వేలు అని మోసం చేశారు.
- ఏ ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేయలేదు.
- విద్యార్థులకు 4 వేలు అని చేతులు ఎత్తేశారు.
- కాంగ్రెస్, బిజెపి మాటలు ఎక్కువ చేతలు తక్కువ.
- గజ్వేల్ రోడ్ షో లో మాజీ మంత్రి హరీష్ రావు

**గజ్వేల్ , నేటిధాత్రి :**
గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్ పూర్ లో ఎంపి అభ్యర్థి వెంకట్రామ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షో లో మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్. రేవంత్ రెడ్డి చెప్పేవి శ్రీరంగ నీతులు, చేసేవి అన్ని తప్పుడు పనులు. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి, మా ఇంటి మీద వాలొద్దు అంటున్నడు. మాటలు ముద్దుగా చెబుతావు చేసే చేష్టలు సక్కగా లేవు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎవరు? మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎవరు? వరంగల్ అభ్యర్థి కడియం కావ్య శ్రీహరి ఎవరు? సికింద్రాబాద్లో పోటీ చేస్తున్న దానం నాగేందర్ ఎవరు? కాకులను వాలనియ్యా అని గద్దలను ఎత్తుకు పోయావు రేవంత్ రెడ్డి. మాట్లాడే హక్కు నీకు లేదు. అన్నీ జుటా మాటలు. సిఎం పదవి దిగజార్చే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. రుణమాఫీ చెయ్యలేదు, హామీలు అమలు చెయ్యలేదు రాజీనామా చేస్తావా అంటే పారిపోయిండు. అయితే తిట్లు లేకుంటే దేవుని మీద ఓట్లు. ఒక్కటన్న పేదలకు పనికి వచ్చే పని చేశారా.. నాలుగు నెలలు అయ్యింది ఒక్కో అక్కకు, చెల్లికి 10 వేల రూపాయలు బాకీ పడిండు. కల్యాణ లక్ష్మికి తులం బంగారం కలిపి ఇస్తా అన్నాడు. లక్ష తులాల బంగారం బాకీ పడ్డడు. బంగారం లేదు, కల్యాణ లక్ష్మి లేదు. కేసీఆర్ గారు కల్యాణ లక్ష్మి ఇచ్చారు, కేసీయార్ కిట్ ఇచ్చారు. 73 కోట్ల రూపాయలు గడా నుండి వెనక్కి తీసుకున్నారు. 45 %ంఎట% కింద డబ్బులు ఇస్తే వాపస్ తీసుకున్నారు. గజ్వేల్ కు గౌరవం తెచ్చింది కేసీఆర్ ఎప్పటికైనా కేసీఆర్ కు గజ్వేల్ మీద ప్రేమ ఉంటుంది. కాంగ్రెస్, బిజెపి మాటలు ఎక్కువ చేతలు తక్కువ. వచ్చే జూన్ కు తెలంగాణ వచ్చి పదేళ్లు. విభజన సమస్యలు పెండింగ్ ఉన్నాయి. అవి సాధ్యం కావాలంటే బి ఆర్ ఎస్ ఎంపీలు గెలవాలి. నేను అసెంబ్లీలో కొట్లాడే బలం మీరు ఇవ్వాలి. గులాబి జెండాను గెలిపించాలి. పేగులు తెగేదాకా మీకోసం కొట్లడతా.. ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ కు గడ్డపారలు అయితయి జిల్లాలు ఎక్కువ అవుతాయట. తేసేస్తారట. అలాంటి వారిని మనం దించాలి. బిజెపి వాళ్లు మనకు చేసింది ఏం లేదు. 300 సిలిండర్ వెయ్యి చేశారు. 60 లీటరు పెట్రోల్ 110 చేశారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ ఎన్నో మాయమాటలు చెప్పారు. ఒక్క పని చెయ్యలేదు. నాలుగేళ్ల తర్వాత ఎన్నిక వస్తె 54 వేల ఓట్లతో బండకేసి కొట్టారు. దుబ్బాకలో చెల్లని వ్యక్తి, గజ్వేల్ లో చెల్లుతుందా..వెంకట్ రామా రెడ్డి మంచి వ్యక్తి, వంద కోట్లతో ట్రస్ట్ పెట్టీ సేవ చేస్తా అంటున్నారు. అలాంటి వ్యక్తిని గెలిపించాలని కోరుతున్నా ఎంపి అభ్యర్థి వెంకటరామరెడ్డి కామెంట్స్...11 సంవత్సరాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో పీడీగా, జాయింట్ కలెక్టర్ గా, కలెక్టర్ గా వివిధ హొదాల్లో మీకు సేవ చేసే భాగ్యం కలిగింది. మీ ఆదరణను, ఆప్యాయతను ఎప్పటికీ మరిచిపోలేను. మీ సేవకుడిగా, మీలో ఒకడిగా ఉండాలని మీ ఆశీర్వాదం కోరుతూ మెదక్ ఎంపీగా మీ ముందుకు వస్తున్నాను. ఉమ్మడి మెదక్ ప్రజల రుణం తీర్చుకోవాలనే సదుద్దేశ్యంతో, నా ఉమ్మడి కుటుంబ ఆస్తి నుంచి రూ. 100 కోట్లతో వెంకటరామ రెడ్డి ట్రస్టు ద్వారా సేవలందిస్తాను. పేద పిల్లలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ, యువతకు స్కిల్ డెవలప్మెంట్, మహిళా సాధికారత కోసం కార్యక్రమాలు నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. నిబద్ధత కలిగిన అధికారిగా, పేదలకు సేవ చేసిన వ్యక్తిగా ఉమ్మడి మెదక్ ప్రజలకు నా జీవితం తెరిచిన పుస్తకం. మరోసారి మీకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని, మీ ఎంపీగా నన్ను దీవించాలని చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను.

# రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగొరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.
దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు

**ఖమ్మం, నేటిధాత్రి :** పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, చిప్ప అందించిన ఘనుడు కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

# బీజేపీ ఇంటింటి ప్రచారం



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కరీంనగర్ భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ కమలం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

# ఆర్థికంగా రాష్ట్రాన్ని చిందరవందర చేసిన కేసీఆర్

**ఖమ్మం, నేటిధాత్రి :**
గత ప్రభుత్వం ఆర్థిక దివాళకు కారణమయ్యిందని ,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు ఈ రాష్ట్రంలో పాలనను చిందరవందరగా చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ఆర్థిక దోపిడీ చేసి, అస్తవ్యస్తం చేసిన ఈ రాష్ట్రాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క రైతుకి రైతుబంధు అందజేస్తామని స్పష్టం చేశారు. 'నాగార్జునసాగర్ నీళ్లు ఎందుకు రాలేదని నిన్న ఓ పెద్దమనిషి వచ్చి అడుగుతున్నాడు. నువ్వు జూన్, జూలై, ఆగస్టులో ఇవ్వలేదు. సెప్టెంబర్‌లో ఇవ్వలేదు. ఇప్పుడు నీళ్లు లేవు అంటున్నావు.. మరి నువ్వు ఎందుకు ఇవ్వలే. రాష్ట్రంలో కరెంటు పోయిందని కథలు చెప్తున్నాడు. 10 ఏళ్లుగా అబద్దాలు చెప్పావు. ఇంకా అబద్దాలు చెప్తే ప్రజలు నమ్మరు. ఇకనైనా అబద్దాలు చెప్పడం మానేయ్‘ అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి తుమ్మల పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి అంతా అండగా ఉందామని పిలుపునిచ్చారు. 'మీ అందరి కష్టంతో.. మీ సహకారంతో.. మీ కృషితో మేమందరం నేడు ఈ స్థానంలో ఉన్నాము. మొట్టమొదటి నుంచి కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి ఒక్క కార్యకర్తని గౌరవంగా చూసుకుంటాం. మీ అనుమతి లేకుండా కొత్తగా ఎవరిని పార్టీలో చేర్చుకోము. 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండాను మోసి పార్టీ కోసం జీవితాన్ని త్యాగం చేసిన కార్యకర్తకే నా మొదటి ప్రాధాన్యత. జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా ఉంటుంది. అందరం క్రమశిక్షణతో నడుచుకుందాం. క్రమశిక్షణ తప్పి మాట్లాడితే అది మనకు, మన పార్టీకి అవమానం. ఈ విషయాన్ని మర్చిపోవద్దు. కాంగ్రెస్ కార్యకర్త కూడా చిరస్థాయిగా నిలబడి ఉంటాడు. జిల్లా అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తాం‘ అని మంత్రి స్పష్టం చేశారు. ఈ దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టిన గాంధీ కుటుంబం కోసం పని చేద్దామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిద్దామని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని కార్యకర్తల సమావేశంలో మంత్రి పిలుపునిచ్చారు. ఈ దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు



**మరిపెడ, నేటిధాత్రి :**
టిఎస్ఎన్ పిడిసిఎల్ సీఎండీ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ సబ్ డివిజన్ పరిధి లోని ఆపరేషన్ మరియు మెంటెనెన్సు విద్యుత్ సిబ్బందికి జూనియర్ లైన్మెన్ నుండి ఫోర్ మెన్ క్యాడర్ వరకు, సిబ్బంది అంతర్గత సమర్థత అభివృద్ధి కోసం శిక్షణ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్ సరఫరా కొరకు మరియు విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం విద్యుత్ సిబ్బంది కి అవగాహన తో పాటు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎస్ఈ. నరేష్ మాట్లాడుతు వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని , విద్యుత్ సిబ్బంది విధులు మరియు బాధ్యతలను తెలియ జేశారు.
అలాగే భారీ వర్షాలు, గాలి దుమారాలు వీచే సమయములో, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని, స్పాట్ ఎర్థింగ్ చేసుకొని లైన్ పనులు చేయాలని, అలాగే వినియోగదారులు కూడా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తల గురించి అవగాహనా కల్పించాలని, అన్ని పరికరాలకు, ఇనుప వస్తువులకు ఎర్థింగ్ చేసుకొని కరెంట్ షాక్ రాకుండా నిరోధించవచ్చని ,విద్యుత్ చాలా ప్రమాదకరం,కంటికి కనపడదు,కావున అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని తెలిపారు. 33కే వి, 11కే వి లైన్ ల నిర్వహణ తరుచుగా చేస్తూ కరెంట్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలనీ, పెండింగ్ బిల్లులు వసూలు చేయాలనీ, విద్యుత్ బిల్లులు ఆన్లైన్లో చెల్లించేలా అవగాహన కల్పించాలని, కరెంట్ బిల్లులు సమయానికి అంది ఇవ్వాలని, స్టాఫ్ అందరూ స్థానికముగా హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని, వినియోగదారులకు సమయానికి సేవలందిస్తూ, సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ లు, సీనియర్ అధికారులు,వివిధ అంశాల పై అవగాహనా శిక్షణ ఇచ్చారు.
విద్యుత్ సిబ్బంది కి అవగాహన సదస్సు ,శిక్షణ తరగతులు మరిపెడ లోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో టెక్నీకల్ డి ఈ సునీత,తొర్రూర్ డిఈ మధుసూదన్,ఏడిఈ లోక్ నాద్ రెడ్డి, సబ్ డివిజన్ ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, ఫోర్మెన్ లు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లు,ఎల్ ఐ లు,లైన్ మెన్ లు,జెల్ ఎం లు ,పాల్గొన్నారు.

# రక్త దాతలే ప్రాణ దాతలు

- ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవాలి
- స్వీప్ కార్యక్రమములో భాగంగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- స్వచ్ఛందంగా ఉస్సహంగా పాల్గొన్న అధికారులు ఉద్యోగులు యువకులు






**ములుగు జిల్లా, నేటిధాత్రి :**
ములుగు స్వీప్ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు రక్త దానం చేసిన రక్తదాతలే ప్రాణ దాతలని రక్తం దానం చేయడం ద్వారా ఒక కుటుంబాన్ని ఆదుకున్నవారు ఔతారని ఆపద సమయంలో కూడా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. స్వీప్ కార్యక్రమములో భాగంగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతం పెంపొందించడానికి వినూత్నంగా జిల్లా కేంద్రములో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని, సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ ద్వారా వివిధ ప్రాంతాలలో తలసేమియావ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందించడం జరుగుతుందని తెలిపారు పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలో ఇదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు యువకులు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరిని తమ ఓటును ఉపయోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని ఓటింగ్ ద్వారానే మంచి ప్రభుత్వాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరిగే పోలింగ్‌లో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయిన జిల్లాగా రికార్డ్ సృష్టించేందుకు ప్రయత్నిస్తూ ఇతర జిల్లాలోని ఓటర్లకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటు వేయడమే కాకుండా తమ చుట్టుపక్కల ఉన్న ఓటర్లు ఓటు వేసేలా కృషి చేయాలన్నారు పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు మిగతా సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రెండు కిలోమీటర్ల దూరంలోపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు యువత ప్రజాస్వామ్యానికి అంబాసిడర్లు రాయబారులుగా పనిచేసి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులే కాకుండా తమ చుట్టుపక్కల ఉన్న ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసేవిధంగా యువత చైతన్యవంతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటును ఎన్నికల్లో ఓటర్లు వినియోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి డి ఆర్ డి ఎ శ్రీనివాస్ కుమార్ 55 సారి రక్తాన్ని దానం చేసిన నందుకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు ఈ శిబిరంలో పాల్గొనడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొన్న అధికారులకు ఉద్యోగులకు, యువకులకు మహిళలకు కలెక్టర్ అభినందించారు ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 174 మంది రక్తాన్ని అందించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి , పంచాయతి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి పి ఆర్ ఓ ఏం డి రఫిక్, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, డి పి యమ్ సతీష్ ఏ పి డి ఈ జి ఎస్ వెంకటనారాయణ ఇతర అధికారులు, ఉద్యోగులు యువకులు పాల్గొన్నారు.

# ఇంట్లో నుంచి వెళ్లగొట్టి షట్టర్‌కు తాళం

- బొత్తల తండాలో ఇద్దరు యువకుల దాష్టికం.
- మరిపెడ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు



**మరిపెడ, నేటిధాత్రి :**
చిట్టి డబ్బులు ఇవ్వడంలేదని ఇద్దరు యువకులు హల్ చల్ చేస్తూ తండ్రి కూతుర్ని ఇంట్లో నుంచి వెళ్ళగొట్టి షట్టర్ కు తాళం వేశారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తల తండాలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితడు పసునూటి శ్రీనివాస్ కథనం ప్రకారం... పసునూటి శ్రీనివాస్ బొత్తల తండాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని కిరాణా షాపు ద్వారా కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. ఇదే తండాకు చెందిన గుగులోతు దేవేందర్ అనే వ్యక్తి నా వద్ద చిట్టి వేశాడు. అదేవిధంగా నా కిరాణం షాపులో ఖాతా పెట్టాడు. డబ్బుల విషయంలో ఇటీవల ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో లావాదేవీల లెక్కలు చూసుకోగా గుగులోతు దేవేందర్ కు తాను రూ. 14.500 ఇవ్వతెలాను. ఇట్టి డబ్బులను పాండు అనే పెద్దమనిషి ఆధ్వర్యంలో మంగళవారం చెల్లించాను. అయినప్పటికీ మరో 10,000 రావాలంటూ పొంతన లేని లెక్కలు చెబుతూ దేవేందర్ అతని బామ్మర్ది అయినా ధర్మసోత్ మహేందర్ తో కలిసి నాపై దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టారు. నన్ను నా కూతుర్ని ఇంట్లో నుంచి బయటికి నెట్టేసి ఇంటి షట్టర్‌కు తాళం వేశారు. ఇంటి ముందు ఉన్న నా ద్విచక్ర వాహనాన్ని దౌర్జన్యంగా తీసుకెళ్లారు. ఇంతటి దౌర్జన్యానికి పాల్పడుతూ నన్ను నా కూతుర్ని ఇంట్లో నుంచి వెళ్లగొట్టిన వీరిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ విషయంపై మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపాడు.

## నేడు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత వనపర్తికి రాక



వనపర్తి, నేటిధాత్రి :
వనపర్తి జిల్లా కేంద్రానికి నేడు రాత్రికి ఆర్యవైశ్య సంఘం తరఫున ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు శ్రీమతి కల్వ సుజాత వనపర్తికి వస్తున్నారని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు ఆత్మీయ సమ్మేళనం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమంటపంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శివసేనారెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు వనపర్తి జిల్లా ఆర్యవైశ్యులు నియోజకవర్గానికి చెందిన పట్టణ ఆర్యవైశ్య అవపా వాసవి క్లబ్ అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ప్రజలే బలరాం నాయక్‌ని గెలిపించుకుంటారు



**మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి**

భద్రాచలం, నేటిధాత్రి :
మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటూ మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో భద్రాచల పట్టణంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ, గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే భద్రాచల నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు, సైడ్ డ్రాయింగ్స్, కరెంటు స్తంభాలు వేయించి అభివృద్ధికి పునాదులు వేశారని, పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఏ రోజు కూడా ఒక అభివృద్ధి పని చేయడం అనేది మేము ఎరగమని ప్రజలు నాయకులతో వాపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ నిజంగా భద్రాచల నియోజకవర్గంలో అభివృద్ధికి పునాదులు వేసింది గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఉన్నటువంటి ఇప్పటి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హయాంలోనేనని. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, ఏ రోజు కూడా భద్రాచల అభివృద్ధి గురించి ఈ ప్రాంత సమస్యల గురించి ఆలోచన చేయలేదని, కనీసం రాముల వారి కళ్యాణానికి భద్రాచలం వచ్చే తీరిక అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేకుండా పోయిందని, అలాంటి అహంకార పూరిత పాలనే ఈరోజు కేసీఆర్ పతనానికి కారణమైందని ఆయన అన్నారు. ఇక్కడి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నియోజకవర్గనీ అభివృద్ధి చేయగల సత్తా ఉన్న పోరిక బలరాం నాయక్‌ని మే 13వ తేదీన జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము, అన్నేం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, మహిళా కాంగ్రెస్ నాయకుల తుమ్మల రాణి, కట్ట కళ్యాణి ,రూప దేవి, పద్మప్రియ ఎస్సీ సెల్,ఎస్టీ సెల్,మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

## రాజారాంపల్లిలో ఊపందుకున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



ఎండపల్లి, నేటిధాత్రి :
ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలు మరియు వడ్లు కొనుగోలు కేంద్రంలో రైతులు,హమాలి సోదరులతో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, అలాగే ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీని అమలు చేయలేక, అన్ని రంగాల్లో విఫలమైనందున కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల్లో వ్యతిరేకత ఉంది వచ్చే ఎన్నికల్లో ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని, ఉపాధి హామీ కూలీలను,రైతులను,కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల బారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ రాజారాంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశం మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ ఏలేటి చంద్రారెడ్డి మెరుగు జానీ దుర్గం కృష్ణ ఇప్పల రాజు మేకల రాజేశం జక్కుల తిరుపతి సిహెచ్ తిరుపతి ఉప్పు రాజయ్య దేవి నరేష్ గాజుల నరేష్ బైరి రామచందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మండల ప్రధాన కార్యదర్శి



తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన నులిగొండ శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఈరోజు ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బి.ఆర్.ఎస్ పార్టీకి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మండల అధ్యక్షులు రాజన్న ఆదేశాను ప్రకారం పార్టీపరంగా ఎన్నో ధర్నాలు రాస్తా రుకులలో పాల్గొనాలని ప్రతి విషయాలలో పార్టీకి అనుగుణంగా నడుచుకున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ తన వ్యక్తిగత కారణాలవల్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శికిపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తన రాజీనామాను ఆమోదించాలని మండల అధ్యక్షులు రాజన్నకు రాజీనామా పత్రం అందజేశారు.

## భోజనం రుచిగా లేదని భార్యను హత్య చేసిన కసాయి భర్త



హైదరాబాద్, నేటిధాత్రి :
వంట రుచిగా చేయడం లేదని భార్యను హత్య చేసిన ఘటన మేడ్చల్ జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. భోజనం బాగోలేదని భార్యను భర్త కొట్టించంపాడు. నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని ప్రగతి బిల్డింగ్ వద్ద ఈ ఘటన జరిగింది. మధ్య ప్రదేశ్ కు చెందిన భార్య భర్తలు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నా రు. వంట బాగోలేదని భార్య రవినాదూబే(26)ని భర్త ఇటుకతో కొట్టాడు. తలకు బలమైన గాయాలు కావ దంతో భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## 10 జీపీఏ సాధించిన కీర్త్



పరకాల, నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన పోచంపల్లి కీర్త్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపి 10 జిపిఏ సాధించాడు. కరీంనగర్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ ప్రతిభ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివిన కీర్త్ అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.కాగా 10 జిపిఏ సాధించిన కీర్త్‌ను తల్లిదండ్రులు రాజ్ కుమార్ ప్రియాంక,ఉపాధ్యాయులు కాలనీ వాసులు తదితరులు అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి మండలంలో కారు జోరు

**ఎంపీ అభ్యర్థికి మద్దతుగా కొడంగల్ గ్రామ ప్రజలు..**



మహబూబ్ నగర్ జిల్లా ::నేటి ధాత్రి
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా...కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని నాచారం, తోగపూర్, సర్జఖన్ పేట గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఆ గ్రామం లోని మహిళలు హారతులతో ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం



పలికారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమానికి రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వేంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతు పలికారు..

## వినోద్ కుమార్ గెలిపించాలని మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పార్లమెంటు సభ్యునిగా ఉన్నప్పుడు కరీంనగర్ నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి పనులతో పాటు మనోహరాబాద్ కరీంనగర్ రైల్వే లైను తో పాటు కరీంనగర్ స్మార్ట్ సిటీగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఉద్యమ సమయంలో కేసీఆర్ వెన్నంటి ఉండి ఎన్నో ఉద్యమాలు చేశారని అటువంటి వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు ఇట్టి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీపీ మానస రాజుపాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి మాజీ ఎంపీపీ సరస్వతి జాగృతి మండల అధ్యక్షులు యూత్ నాయకులు మండల పార్టీ నాయకులు వార్డు కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి



చిట్యాల, నేటిధాత్రి :
బీసీ ఎస్సీ ఎస్టీలైన సబ్బండ కులాల తరఫున ఉన్న ఏకైక పార్టీ ధర్మసమాజ్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మేకల సుమన్ ను గెలిపించాలని ఆ పార్టీ మండల నాయకులు పుల్ల అశోక్ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను కోరారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీకి చెప్పుల గుర్తు ఎన్నికల కమిషన్ కేటాయించిందని ఆ గుర్తుకు ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలన్నీ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు వ్యతిరేకమని భారత రాజ్యాంగాన్ని నిర్మూలించడానికి అవి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగ రక్షణ పార్టీగా ధర్మసమాజ్ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది, రెడ్డి వెలుమలకు రాజకీయ చరమగీతం పాడి, అణగారిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టేందుకు ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు. చెప్పుల గుర్తుకు ఓటు వేసి ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి మేకల సుమన్ ని గెలిపించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నెరేళ్ల రమేష్, మట్టెవాడ కుమార్, నద్దునూరి రాజకుమార్, పర్లపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ సమీక్షలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



వనపర్తి, నేటిధాత్రి :
వనపర్తి జిల్లా గోపాల్ పెట్ మండలం తాడిపర్తి నర్సింగాయపల్లి తెలుగుదేశం బిజెపి టిఆర్ఎస్ పార్టీల నుండి హైదరాబాదులో గాంధీభవన్లో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి సమీక్షంలో తాడిపర్తి మాజీ సర్పంచ్ వనపర్తి జిల్లా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు జోగు శాంత న్న ఆధ్వర్యంలో తాడిపత్రి గ్రామానికి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎఐసిసి కోఆర్డినేటర్ ఆదిత్య తాడిపర్తి సర్పంచ్ గణేష్ గౌడ్ వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ పరశురాం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం



తంగళ్ళపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో 191వ బూతు తరఫునఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని అటువంటి బిజెపి అభ్యర్థి బండి సంజయ్ నీ గెలిపించి కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు చేస్తున్నటువంటి మోసాలను ప్రజలు గమనిస్తున్నారని దేశంలో అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గజ బింకర్ సంతోష్ లింగారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ



గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :
గుండాల మండల ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిల్లా డివిఏహెచ్ఓ అధికారి డాక్టర్ పురేందర్ గుండాల పశువుల డాక్టర్ రాజేష్ కు సంబందించిన పలు రిజిస్టర్ లను తనిఖీ చేసారు. అదేవిదంగా సమ్మర్ సిసన్ లో పశువులకు వచ్చే దొబ్బ వాపు, జబ్బ వాపు వంటి వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని అన్నారు. అదేవిదంగా సమ్మర్‌లో పశువులను మేపే పలు యాజమాన్య పద్ధతులను రైతులకు అవగాహనా సదస్సులను నిర్వహించాలని వైద్య సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బి హరికిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయకేతనం



చందుర్తి, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చందుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పదవతరగతి పరీక్షకు 249 మంది హాజరు కాగా 236 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 127 బాలురులకు గాను 119 పాసయ్యారు. 122 బాలికలకు 117 ఉత్తీర్ణలయ్యారు. బండపల్లి, మల్యాల, మరిగడ్డ, నర్సింగాపూర్ తో పాటు మండల కేంద్రంలోని కస్తూర్బా హైస్కూల్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మూడపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన వట్టిమల్ల మణిచరణ్ 9.8, మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన శ్రీధర్ల శ్రీజ 9.5 గ్రేడింగ్ పాయింట్స్ సాధించారు. గడ్డం శివప్రియ ఎన్గల్ హైస్కూల్, ఇల్లంతకుంట మణిచంద్ర మూడపల్లి హైస్కూల్ యం సాత్విక , నర్సింగాపూర్ హైస్కూల్ విద్యార్థులు 9.3 సాధించారు. వీరికి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు అభినందించారు.

## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభం



భద్రాచలం, నేటిధాత్రి :
భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజాల లక్ష్మీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయ కులు ఎండి నవాబ్, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేశ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ ఎండి జిందా, యూత్ నాయకులు ఆకుల వెంకట్, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ జనరల్ సెక్రటరీ పిట్టల కమల, టౌన్ ప్రెసిడెంట్ అరుణ, జాయింట్ సెక్రటరీ మాలతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాయ్, అన్నపూర్ణమ్మ, శారద ,ప్రేమమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



కొత్తగూడ, నేటిధాత్రి :
మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన గూడూరు సిఐ కోట బాబురావు, యస్ఐ దిలీప్. గంగారం ఎస్ఐ రవికుమార్ .అనంతరం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సీఐ బాబురావు, కొత్తగూడ. గంగారం ఎస్సైలు దిలీప్. రవికుమార్ పరిశీలించారు..
కొత్తగూడ మండలంలో 38-పోలింగ్ కేంద్రాలు 4- సెక్టర్లు 4- రూట్లు మొత్తం ఓటర్ల సంఖ్య 23640 ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగానే పోలీసులు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.. గతంలో కొత్తగూడ మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఏడు ఉండగా ఆ గ్రామాల్లో పోలీసులు ముందస్తుగానే పర్యటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు.

## జిల్లాలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు

హైదరాబాద్, నేటిధాత్రి :
జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ దిశా నిర్దేశం తో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్రస్థాయిలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టి ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వివిధ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఎస్ హెచ్ జి మెంబర్స్, పట్టణ మహిళా సమాఖ్య లతో, టి ఎల్ ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్ లతో సమావేశాలు నిర్వహించి తప్పని సరిగా తమకు నచ్చిన వారికి ఓటు వేయాలని చెబుతున్నారు. ఇంటింటికీ వెళ్లి పోలింగ్ తేదీ స్టిక్కర్ వేస్తూ, ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని వివిధ ప్రాంతాలలో, జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని జోన్లలో, హైదరాబాద్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో, స్వీప్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. పి డబ్ల్యు డి, సీనియర్ సిటిజన్స్ కు సాక్ష్యం యాప్ పై అవగాహన కల్పిస్తున్నారు. తప్పకుండా ఓటు వేస్తాను అని ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగించు కోవడంపై, ఓటరు జాబితాలో తమ ఓటు ఉన్నది లేనిది ఎలా చెక్ చేసుకోవాలి, పోలింగ్ బూత్ తెలుసుకోవడం, తదితర అంశాలపై అవగాహన కల్పించి, ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తూ, ఇంటింటికీ వెళ్లి మే,13న ఓటు వేయాలని స్టిక్కర్ వేస్తూ, ఓటర్ స్లిప్ లను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. విక్రంపురి, కార్ఖానా మెయిన్ రోడ్, భాషా షోరూం, వాసే బేకరీ, రిలయన్స్ షోరూం, న్యూ అశోక్ నగర్, పార్సిగుట్ట, సంజీవపురం, టయోటా షోరూం, లంగర్ హౌస్, బాపూ ఘాట్ ఎస్బిఐ, నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్, టోలిచౌకి బంజారా దర్వాజా, మెహదీపట్నం, అడ్డగుట్ట, మెట్టుగూడ, బౌద్ధ నగర్ తదితర ప్రాంతాలలో ఐ ఓట్ ఫర్ షూర్ అన్న నినాదంతో ప్రజలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తు ఓటర్లకు అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేస్తున్నారు.

## ప్రజా భవన్‌లో రా ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్



వనపర్తి నేటిధాత్రి: హైదరాబాదులో ప్రజా భవన్‌లో ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జీ చిన్నారెడ్డి ఛాంబర్‌లో వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ కలిశారు ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

# విమానంలో పొగలు

## అత్యవసర స్లైడ్ ద్వారా బయటపడుతూ గాయాలపాలైన ప్రయాణికులు



**డేస్క్, నేటిధాత్రి:**
లేజర్ ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు ఊహించని అనుభవం ఎదురైంది. వారు ప్రయాణిస్తున్న విమానంలో పొగలు రావడంతో.. అత్యవసర స్లైడ్ ద్వారా విమానం నుంచి బయటపడే క్రమంలో గాయపడ్డారు ది ఏవియేషన్ హెరాల్డ్ తెలిపిన వివరాల ప్రకారం.. లేజర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం వెనెజులా నుంచి డొమినికన్ రిపబ్లికన్‌కు బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 91 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, విమానంలో పొగలు గుర్తించిన సిబ్బంది వెంటనే ప్రయాణికుల్ని అప్రమత్తం చేశారు. విమానాన్ని ఖాళీ చేయాల్సిందిగా అనౌన్స్ చేశారు. సిబ్బంది అనౌన్స్‌మెంట్‌తో అందులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అత్యవసర స్లైడ్ ద్వారా బయట పడేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో విమానం నుంచి స్లైడ్ ద్వారా బయటపడే సమయంలో తీవ్ర గాయాలపాలయ్యారు. కొందరు కిందకు జారి అదే వేగంతో పైకిలేచి కిందపడిపోయారు. వెనెజులా రాజధాని కారకాస్ శివారులోని మైక్వేటియా సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన వారిని ఎయిర్‌పోర్ట్ సిబ్బంది వెంటనే స్థానిక ఆసుపత్రులకు తరలించారు. అయితే, విమానంలో పొగకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ మేరకు ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘటన తర్వాత దాదాపు మూడు గంటల ఆలస్యంగా విమానం శాంటో డొమింగోకు బయలుదేరినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

## అరెస్ట్ వారెంట్ జారీ చేసేందుకు వెళ్లిన వారిపై కాల్పులు



**డేస్క్, నేటిధాత్రి:**
అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. నార్త్ కరోలినా రాష్ట్రంలో జరిగిన ఈ ఘటనలో ముగ్గురు యూఎస్ మార్షల్స్ ప్రాణాలు కోల్పోయారు. చార్లోట్ లోని గాల్ వే డ్రైవ్ వద్ద నివసిస్తున్న ఓ పాత నేరస్తుడికి అరెస్టు వారెంట్ జారీ చేసేందుకు యుఎస్ మార్షల్స్ టాస్క్ ఫోర్స్ లోని అధికారులు వెళ్లారు. ఆ సమయంలో పోలీసులపై నిందితుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ముగ్గురు అధికారులు ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురు గాయపడినట్లు యూఎస్ మీడియా వెల్లడించింది. నిందితుడు కాల్పులు జరపడంతో రంగంలోకి దిగిన శ్వాట్ టీంలు ఎదురుకాల్పులు జరిపి ఓ నిందితుడిని మట్టుబెట్టినట్లు పేర్కొంది. మరో ఇద్దరు అనుమానితులను అరెస్టు చేసినట్లు యూఎస్ మీడియా తెలిపింది.

## భోపాల్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపులు



**డేస్క్, నేటిధాత్రి:** దేశంలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. సోమవారం ఉదయం రాజస్థాన్‌లోని జైపూర్ మహారాష్ట్రలోని నాగ్‌పూర్ గోవా విమానాశ్రయాలకు ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఎయిర్‌పోర్ట్‌కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ విమానాశ్రయానికి గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. దీంతో వెంటనే ఎయిర్‌పోర్ట్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు బాంబ్ స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టినట్లు గాంధీ నగర్ పోలీసులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ విశాల్ కుమార్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## అంతరిక్ష శకలాన్ని ఢీకొట్టకుండా తప్పించేందుకు

♦4 సెకండ్ల ఆలస్యంగా చంద్రయాన్ 3 ప్రయోగం



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
గత ఏడాది చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి ఇస్రో విజయవంతంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి ఒక ఆసక్తికర విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. చంద్రయాన్-3 మిషన్‌ను 4 సెకండ్ల ఆలస్యంగా ఇస్రో ప్రయోగించింది. ఓ అంతరిక్ష శకలాన్ని ఢీకొట్టకుండా తప్పించే ప్రయత్నంలో భాగంగా ఇలా చేసినట్టు ఇస్రో తాజా నివేదికలో పేర్కొన్నది. ఆర్బిటల్ కక్ష్యలో శాటిలైట్, శకలం ఒకదానికొకటి దగ్గరికి రాకుండా చేసే ప్రయత్నంతలో ఈ జాప్యం అనివార్యమైందని తెలిపింది. 60 ఏండ్లకు పైగా అంతరిక్ష కార్యకలాపాల వలన అంతరిక్షంలో వేలాది సంఖ్యలో శకలాలు తిరుగుతుంటాయన్న విషయం తెలిసిందే.

## ఎండీహెచ్, ఎవరెస్ట్ మసాలాలపై దర్యాప్తు చేస్తున్నామన్న ఆస్ట్రేలియా..!




**డేస్క్, నేటిధాత్రి:**
భారత్‌కు చెందిన ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలాలపై విచారణ జరుపుతున్నట్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు ప్రకటించాయి. ఇటీవల ఎవరెస్ట్ మసాలాలో పురుగుల మందు అవశేషాలు ఉన్నట్లు సింగపూర్ ప్రభుత్వం గుర్తించి.. తిరిగి వాటిని భారత్ పంపేయాలని ఆదేశించింది. ఎండీహెచ్ సాంబార్ మసాలాలో సైతం కేన్సర్ కారకాలు ఉన్నట్లుగా తేలింది. దాంతో ఎండీహెచ్ మలాసాపై హాంకాంగ్ సర్కారు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రెండు ఉత్పత్తులపై భారత ప్రభుత్వం సైతం దృష్టి సారించి.. ఆయా ఉత్పత్తులపై దృష్టి సారించి.. వివరాలు సేకరిస్తున్నది. ఆయా దేశాల నుంచి సైతం వివరాలు సేకరణలో నిగమగ్నమైంది. ఈ క్రమంలో ఫుడ్ స్టాండర్డ్స్ ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ (%ఖీూాచ్గీ%) మంగళవారం ఎండీహెచ్, ఎవరెస్ట్ మసాలాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆస్ట్రేలియా మార్కెట్ నుంచి ఆయా కంపెనీల మసాలాలను రీకాల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. హాంకాంగ్ ఇటీవల మూడు ఎండీహెచ్ మసాలా దినుసులు, ఎవరెస్ట్ చేపల మసాలాలు విక్రయాలను నిషేధించింది. ఎథిలీన్ ఆక్సైడ్ అధికంగా ఉన్నందున సింగపూర్ ఎవరెస్ట్ మసాలాను మార్కెట్ నుంచి రీకాల్ చేసింది. సమస్యను అర్థం చేసుకునేందుకు ఇతర దేశాలతో కలిసి పని చేస్తున్నామని. ఆస్ట్రేలియాలోనూ తదుపరి చర్యలు అవసరమా? కాదా? అని నిర్ణయించేందుకు ఫెడరల్ స్టేట్ అండ్ టెరిటరీ ఫుడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నట్లు ఫుడ్ స్టాండర్డ్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆస్ట్రేలియాలో విక్రయించే ఆహార పదార్థాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడేందుకు అనుమతి లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఎండీహెచ్, ఎవరెస్ట్ ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలో అధికంగా అమ్ముడయ్యే మసాలాలు. అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (%ఖీణూ%) సైతం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది.

## రహదారులు రక్తసిక్తం..

## రెండు వేర్వేరు ఘటనల్లో 11 మంది దుర్మరణం



**డేస్క్, నేటిధాత్రి:**
దేశంలో రహదారులు రక్తమోడాయి. కేరళ, బీహార్ రాష్ట్రాల్లో ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనల్లో సుమారు 11 మంది దుర్మరణం పాలయ్యారు. బీహార్ లోని బగల్పూర్ లో ఓ ట్రక్కు ఎస్‌యూవీ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఆమపూర్ గ్రామంలోని గోఘా పోలీసు స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 80పై సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ముంగేర్‌లోని ధాపరి నుంచి కహల్‌గావ్‌లోని శ్రీమత్‌పూర్‌లో జరుగుతున్న ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు కొందరు



ఎస్‌యూవీలో బయలుదేరారు. కారు గోఘా పోలీసు స్టేషన్ పరిధిలోకి రాగానే.. రాడ్‌ల లోడు లారీ టైర్ పేలడంతో కారుపై బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మరో ఘటనలో కేరళ రాష్ట్రం కన్నూర్‌లో సోమవారం రాత్రి ఓ కారు, లారీ ఢీ కొన్నాయి. పున్నచ్చేరిలో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## తొమ్మిది మంది మావోలు హతం



**డేస్క్, నేటిధాత్రి:**
ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమైనట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో మహిళా దళ సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. సంఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47తో సహా భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు, జిల్లా రిజర్వ్ గార్డ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త భద్రతా బృందానికి మధ్య మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా అధికారులు తెలిపారు. నారాయణపూర్, కాంకేర్ సరిహద్దు ప్రాంతంలోని అబుజ్‌మర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు సోమవారం ఆపరేషన్ కోసం బయలుదేరాయి. టెక్‌మెటా, కాకూర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో బలగాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. మహిళా మావోయిస్టులతో సహా మొత్తం తొమ్మిది మంది మావోల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని.. వాటి గుర్తింపు పనులు కొనసాగుతున్నాయని ఓ అధికారి తెలిపారు. మావోయిస్టుల శిబిరం నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఓ ఏకే 47తో సహా నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు లకు భారీగా ఎదురు దెబ్బ తగులుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. మృతుల్లో సీనియర్ నేత శంకర్‌రావు సైతం ఉన్నారు. 16న బినాగుండ, కొరోనార్ గ్రామాల మధ్య హపటోలా అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో మావోయిస్టులు ఒకేసారి ఇంతమంది ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారి.

## అమ్మ కాళ్లకు వందనం

## ఇండియన్ నేవీ చీఫ్ వినమ్రత



**డేస్క్, నేటిధాత్రి:**
భారత నావికాదళం చీఫ్ గా బాధ్యతలు చేపట్టడానికి ముందు అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి తన తల్లి రజ్నీ త్రిపాఠి పాదాలకు నమస్కరించారు. కొడుకు తన పాదాలను తాకగానే లేచి నిలబడిన తల్లి.. దినేశ్ త్రిపాఠిని ఆత్మీయ ఆలింగనం చేసుకుని వీపుపై తట్టారు. ఈ వినమ్ర దృశ్యం అందరి హృదయాలను తాకింది. ఈ అపూర్వ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. కింది వీడియోలో ఆ దృశ్యాలను మీరు కూడా వీక్షించవచ్చు. అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి ఇవాళ ఇండియన్ నేవీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమం జరిగింది. ఇప్పటిదాకా నేవీ చీఫ్‌గా ఉన్న హరికుమార్ పదవీ విరమణ చేయడంతో.. ఆయనతో నూతన నేవీ చీఫ్‌గా దినేశ్ త్రిపాఠి బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ నేవీ అన్ని విధాలం పటిష్టంగా ఉన్నదని ఈ సందర్భంగా త్రిపాఠి అన్నారు. అందివస్తున్న నూతన సాంకేతికతలను వినియోగించుకుని నేవీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. కాగా అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి ఇప్పటి వరకు ఇండియన్ నేవీలో 'వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్'గా బాధ్యతలు నిర్వహించారు. దినేశ్ త్రిపాఠి 1964 మే 15న జన్మించారు. రేవా సైనిక్ స్కూల్‌లో ఆయన విద్యాభ్యాసం జరిగింది. 1985 జూలై 1న ఇండియన్ నేవీకి చెందిన ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో చేరారు. కమాండింగ్ ఇన్ చీఫ్ ఆఫ్ ది వెస్టర్న్ నేవల్ కమాండ్‌లో ఆయన ఫ్లాగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. వినాశ్, కిర్క్, త్రిశూల్ లాంటి భారత నేవీ నౌకలపై ఆయనకు కమాండింగ్ ఉంది. నేవీకి అందించిన సేవలకు గుర్తింపుగా దినేశ్ త్రిపాఠిని అతి విశిష్ఠ్ సేవా మెడల్ (%ూూవీ%), నౌ సేనా మెడల్ (%చీవీ%) వరించాయి.

## ఫ్రాన్స్ వర్సిటీకి పాకిన పాలస్తీనా అనుకూల నిరసనలు

♦టెంట్ల నుంచి విద్యార్థులను ఈడ్చిపాడేసిన పోలీసులు



**డేస్క్, నేటిధాత్రి:**
పాలస్తీనా అనుకూల నిరసనలతో అమెరికాలో ప్రఖ్యాత యూనివర్సిటీలు అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. తరగతుల బహిష్కరణతో పాటు విద్యార్థుల నిరసనలు, అరెస్ట్‌లతో వర్సిటీలన్నీ అట్టుడుకుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ నిరసనలు ఫ్రాన్స్ యూనివర్సిటీలకు కూడా పాకాయి. సోమవారం పారిస్‌లోని ప్రతిష్టాత్మక సోర్బోన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసనలకు దిగారు. వర్సిటీ ప్రాంగణంలో టెంట్లు ఏర్పాటు చేసి పాలస్తీనాకు అనుకూలంగా నిరసన తెలుపుతున్నారు. అధికారులు నిరసన తెలుపుతున్న విద్యార్థులను విశ్వవిద్యాలయం బహిష్కరించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీసులు (%ఖీతీవఅఎ్ష జూశీశ్రీఱఎవ%) నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు. విద్యార్థులను టెంట్ల నుంచి పోలీసులు ఈడ్చి పడేసి వాటిని అక్కడి నుంచి తొలగించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

### అట్టుడుకుతున్న వర్సిటీలు.. 900 మంది అరెస్ట్

మరోవైపు విద్యార్థుల అరెస్ట్‌లు, తరగతుల బహిష్కరణతో గత కొన్నిరోజులుగా అమెరికా యూనివర్సిటీలు అట్టుడుకుతున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనాకు అనుకూలంగా విద్యార్థులు రోజురోజుకూ నిరసనలు తీవ్రతరం చేస్తున్నారు. ఈ యుద్ధంలో పాలస్తీనాకు విముక్తి కల్పించాలని, గాజాపై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌తో ఆర్థిక సంబంధాలను అమెరికా తెంచుకోవాలని ఆందోళన కారులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో నిరసనకారులను పోలీసులు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. ఇక న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఏప్రిల్ 18న జరిగిన సామూహిక అరెస్ట్‌ల తర్వాత అమెరికా వ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో సుమారు 900 మందిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు యూఎస్ మీడియా వెల్లడించింది.

### హార్వర్డ్ వర్సిటీలో పాలస్తీనా జెండా ఎగురవేసిన నిరసనకారులు..

కొలంబియా వర్సిటీలో మొదలైన నిరసనలు దాదాపు అమెరికా వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలకు (%ఖూ ఖఅఱ-జవతీంఓఱవం%) విస్తరించాయి. ఆందోళనలపై పోలీసులు, వర్సిటీల అధికారులు ఉక్కుపాదం మోపుతున్నా నిరసనకారులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రముఖ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో (%ఝుతీఝుతీస ఖఅఱజవతీంఓఎ%) నిరసనకారులు పాలస్తీనా జెండాను ఎగురవేయడం కలకలం సృష్టించింది. అక్కడి జాన్ హార్వర్డ్ విగ్రహంపై పాలస్తీనా జెండా ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు. ఆ ప్రదేశంలో అమెరికా జెండాను ఉంచేందుకు ఉద్దేశించినది. అయితే, కొన్ని సందర్భాల్లో ఎవరైనా విదేశీ ప్రతినిధులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను అక్కడ ఉంచుతారు. కానీ నిరసనకారులు అమెరికా జెండాను పక్కనపెట్టేసి.. ఆ ప్రదేశంలో పాలస్తీనా జెండా ఎగురేయడం స్థానికంగా కలకలం సృష్టించింది.

### వైట్ హౌస్‌ను తాకిన నిరసన సెగలు

మరోవైపు ఈ నిరసనల సెగలు అమెరికా అధ్యక్షుడి నివాస భవనమైన వైట్‌హౌస్‌ను కూడా తాకాయి. బైడెన్ వైట్ హౌస్‌లో ఇచ్చే ఎన్నికల ఏడాది విందుకు హాజరైన వేలాది జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను నిరసనకారులు విమర్శించారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు.

# సిరిసిల్లకు సీఎం రేవంత్ రెడ్డి



▶▶సిరిసిల్లలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు
▶▶పాత ఎల్లమ్మ గుడి సమీపంలోని మైదానంలో
▶▶సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మే 3న పీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జరిగే బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. స్థానిక పాత ఎల్లమ్మ గుడి సమీపంలోని మైదానంలో మే 3న మధ్యాహ్నం మూడు గంటలకు బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ సభ స్థలి ప్రాంగణాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా ఎన్నికల ప్రచార సభను నిర్వహిస్తున్నారు. ఇందు కోసం భారీ బహిరంగ సభ నిర్వహణకు కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సభా స్థలి పరిశీలన అనంతరం కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారీ ఎత్తున సిరిసిల్ల నియోజకవర్గం నుండి జనాన్ని, పార్టీ శ్రేణులను, శ్రేయోభిలాషులను తరలించి సభను విజయవంతం చేయడం కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎంత మందిని ప్రజల్ని తరలించాలో, పార్టీ శ్రేణులకు ఉత్సాహం కలిగించడానికి సమాలోచనలు చేస్తున్నట్టు తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సభ ప్రాంగణం పరిశీలనలో కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నరసయ్య, చొప్పదండి ప్రకాష్, వైద్య శివప్రసాద్,కాముని నళినికాంత్, మ్యాన ప్రసాద్, అకునూరి బాలరాజు, వెలుముల తిరుపతిరెడ్డి, యేల్లే లక్ష్మినారాయణ, నేరెళ్ల శ్రీకాంత్,వేముల రవి, గుండ్లపెల్లి గౌతమ్, కుడిక్యాల రవి, రెడ్డి నాయక్, వెంగళ లక్ష్మీ నరసయ్య, బైరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
ఇల్లందు డిఎస్పీ చంద్రభాను గుండాల సీఐ రవీందర్, ఎస్ఐ రాజశేఖర్ రోళ్లగడ్డ, నర్సాపురం తండాలు మంగళవారం సందర్శించి ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మే 13 వ తారీఖున జరిగే పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోలని, ప్రజలు ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలని, ఎటువంటి హింసాత్మాక ఘటనలు జరుగకుండా కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు .డబ్బు కోసం ఓటు హక్కు అమ్ముకోవద్దు అని తెలిపారు. వేసవి కాలం కనుక ఉదయం పూట ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఎక్కువగా వెళ్ళాలి అని తెలిపారు.సోషల్ మీడియా లో ఇతర పార్టీల గురించి తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ఆ తర్వాత గుండాల చెక్ పోస్ట్ ని సందర్శించి సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.



# జైపూర్ మండలంలో రోజురోజుకీ బలపడుతున్న బీజేపీ పార్టీ

➤దుబ్బపల్లి గ్రామంలో బిజెపి శ్రేణులతో భారీ సమావేశం

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో మంగళవారం రోజున సర్వ మాజీ సర్పంచ్ దూటా రాజ్ కుమార్ అధ్యక్షతన సుమారు 1500 మందితో దుబ్బపల్లి గ్రామ ఫంక్షన్ హాల్ లో బిజెపి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంటు బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది నూతన నాయకులు,కార్యకర్తలు, యువకులు బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ నూతనంగా పార్టీలోకి చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ,మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారని, ప్రజల వైద్యం కోసం 5 లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, ఉచిత కరోనా టీకాలు ఉచిత రేషన్ బియ్యం, గ్రామ పంచాయతీలలో ఎన్ఆర్ఈజీపి నిధుల ద్వారా గ్రామాల్లో రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్ల నిర్మాణం, మన ఊరు మనబడి, డంపింగ్ యార్డ్ లు, వైకుంఠధామాలు, వివిధ సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజలకు మోదీ అండగా నిలిచారని భారత్ మే గరీబ్ హఠావ్ అనే నినాదంతో ముందుకెళ్తున్నారని అన్నారు. అదే విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన దేశాన్ని ప్రపంచంలో దేశాలలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు, 6300 కోట్ల తో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరించి వందల మందికి ఉపాధి కల్పించారని అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ గెలిస్తే ప్రతిపక్షంలో ఉండి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేయడం తప్ప వారితో ప్రయోజనం లేదని కాబట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కుటుంబ పాలనకు బుద్ధి చెప్పి బీజేపీ పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారెంటీలో మహిళలకు 2500 రూపాయలు, ఉచిత ఇండ్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల రూపాయలు రుణ మాఫీ, 15 వేల రూపాయల రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఎక్కడ అని ప్రశ్నించారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ లో వేరే దళితులే లేనట్టుగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఒకే కుటుంబంలోని ఇద్దరికీ ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి ఇప్పుడు అదే కుటుంబానికి ఎంపీ సీటు ఇచ్చి మిగితా దళితులను కాంగ్రెస్ పార్టీ అవమానించిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుటుంబ పార్టీ అని కుటుంబ పాలనకు బీజేపీ పూర్తిగా వ్యతిరేకమని పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని, కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని మరొక సారి మోదీ ప్రధాన మంత్రి అవడం ఖాయమని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు,దుర్గం అశోక్, ఆరుముల్ల పోషం, సుందిళ్ల మల్లేష్, చెన్నూరు సమ్మయ్య, డాక్టర్ రఘునందన్, పోట్టాల నాగరాజు, రామగిరి శ్రీపతి, మరియు సుమారు 1500 మంది బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.





## హ్యాండ్ బాల్ సెలెక్షన్ ట్రాయల్స్ లో శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన రాహుల్

**ఎండపల్లి, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికీ చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారులు జైనపురం రాహుల్, వనం మహేష్, జైనపురం వంశీ ఈనెల 23న శాతవాహన యూనివర్సిటి పరిధిలో నిర్వహించి నటువంటి హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి శాతవాహన యూనివర్సిటీ జట్టుకి ఎంపిక కావడం జరిగింది. వీరు మే నెల 2వ తేది నుండి 6 వ తేది వరకు కేరళ రాష్ట్రం కొట్టాయం లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు సాయికుమార్,మహేష్ తెలియజేశారు. వీరి



ఎంపిక పట్ల మాజీ సైనికోద్యోగులు ముదిగంటి రమణారెడ్డి ప్రముఖ సినీ నిర్మాత సాన యాదిరెడ్డి ఓజ్జల చారిటబుల్ ట్రస్ట్ ఓజ్జల మహేష్ ,సీనియర్ క్రీడాకారులు బాస మహేష్,మౌనిక,అనూష, అక్షయ్, జీవన్ మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ,అభినందించారు

## ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలి

**రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):**
కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు ఇతర అంశాలపై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో పౌర సరఫరాల శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, మెప్మా వారి ఆధ్వర్యంలో ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల



ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, మెప్మా ల ఆధ్వర్యంలో ఇప్పటి దాకా 11,946 మంది రైతుల నుంచి 80,827 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. మొత్తం రూ. 84 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేంద్ర ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయీబ్రాహ్మణ కుటుంబాలకు అన్నివిధాల అండగా ఉంటుంది

♦శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమా వేశానికి శేరిలింగంపల్లి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వ ర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నా యి బ్రాహ్మణుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మ ణులు రానున్న పార్లమెంట్ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్ట ర్.జి.రంజిత్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,నాయకులు గొట్టిముక్కల వెంక టేశ్వరరావు,నల్ల సంజీవరెడ్డి,కృష్ణ ముదిరాజ్,మరేళ్ల శ్రీనివాస్,ఏకాంత్ గౌడ్,బాప్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

♦కండవు కప్పి ఆహ్వానించిన ఎంపీ సంజయ్

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొప్ప వెంకన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వీరికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కొరకు కృషి



చేస్తానని తెలిపారు

## ఎస్. ఎస్. సి ఫలితాలలో రెయిన్బో ఇంగ్లీష్ మీడియం ప్రభంజనం

**రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):**
మంగళవారం ప్రకటించిన ఎస్. ఎస్. సి - 2024 ఫలితాలలో రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్టూడెంట్స్ ప్రభంజనాన్ని సృష్టించారు. హాజరైన 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు 9.7, 6 మంది విద్యార్థులు 9.0 జిపిఏ ఆపైన సాధించారని మరియు 100 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలుపుతూ సంతోషిస్తున్నామని అన్నారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు.










## జాలీ ఎల్ఎల్‌బీ 3 ఆన్ డ్యూటీ. అక్షయ్‌కుమార్ టీం సర్‌ప్రైజ్ అప్‌డేట్

బాలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంచైజీల్లో ఒకటి జాలీ ఎల్ఎల్‌బీ సుభాష్ కపూర్ డైరెక్ట్ చేసిన ఫస్ట్ పార్టులో బొమన్ ఇరానీ, అర్షద్ వర్షి, అమృతారావు, సౌరభ్ శుక్లా ప్రధాన పాత్రల్లో నటించగా.. సీక్వెల్ జాలీ ఎల్ఎల్‌బీ 2లో అక్షయ్‌కుమార్, అర్షద్ వర్షి నటించారు. కోర్టు రూం డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మంచి స్పందన రావడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా అక్షయ్ కుమార్ అందరికీ సర్‌ప్రైజ్ ఇస్తూ జాలీ ఎల్ఎల్‌బీ 3 కు సంబంధించి సర్‌ప్రైజ్ అప్‌డేట్ అందించి అందరినీ ఖుషీ చేస్తున్నాడు. జాలీ ఎల్ఎల్‌బీ 3 షూటింగ్ రాజస్థాన్‌లో షురూ అయింది. షూట్ సందర్భంగా అక్షయ్‌కుమార్‌కు ఘనంగా స్వాగతం పలుకున్న వీడియోతోపాటు షూట్ లొకేషన్‌లో తీసిన కొన్ని విజువల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. మొత్తానికి అక్షయ్‌కుమార్ తన అభిమానుల కోసం మరో ఫన్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నట్టు చెప్పకనే చెబుతూ ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. తాజా ప్రాజెక్ట్‌లో అక్షయ్‌కుమార్, అర్షద్ వర్షి, సౌరభ్ శుక్లా మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరుబోతున్నారు. ఈ క్రేజీ కాంబో బాక్సాఫీస్‌ను షేక్ చేయడం గ్యారంటీ అని ఇప్పుడు తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.






## షూటింగ్ షురూ చేసేది ఆరోజే



మహేశ్, రాజమౌళి సినిమాపై వస్తున్న అప్‌డేట్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. ఈ సినిమా గురించి పలు వేదికల్లో కథారచయిత విజయేంద్రప్రసాద్ కొన్ని లీకుల్ని ఇచ్చారు. తాను, రాజమౌళి దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్‌కు పెద్ద అభిమానులమని, ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ స్క్రిప్ట్‌ని రాశామని ఆయన ఓ వేదికపై చెప్పిన విషయం తెలిసిందే. హనుమంతుని లక్షణాలతో ఇందులో మహేశ్ పాత్రను రాజమౌళి డిజైన్ చేసినట్టు సమాచారం. ఇదిలావుంటే.. ఇందులో మహేశ్‌కు జోడీగా ఓ విదేశీభామ నటిస్తున్నట్టు గతంలో వార్తలొచ్చాయి. తాజా సమాచారం మేరకు ఆమెతో పాటు అలియాభట్ కూడా ఇందులో భాగం కానున్నదట. మరి ఆమెది హీరోయిన్ పాత్రా? లేక ప్రత్యేక పాత్రా? అనేది తెలియాల్సివుంది. సూపర్‌స్టార్ కృష్ణ పుట్టినరోజైన మే 31న ఈ సినిమాకు సంబంధించిన తొలి ప్రెస్‌మీట్‌ని మేకర్స్ నిర్వహించనున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అలాగే మహేశ్ పుట్టినరోజైన ఆగస్ట్ 9న పూజా కార్యక్రమంతో ఈ సినిమా షూటింగ్‌కు శ్రీకారం చుట్టాలని రాజమౌళి భావిస్తున్నారట. ఎస్.ఎస్.రాజమౌళి మార్క్ కథనంతో తెరకెక్కనున్న ఈ సినిమాకు ఎం.ఎం.కీరవాణి స్వరాలందిస్తున్న విషయం తెలిసిందే. కె.ఎల్.నారాయణ ఈ ప్రతిష్టాత్మక పాన్ వరల్డ్ సినిమాకు నిర్మాత.

## కల్కి 2898 ఏడీలో కమల్‌హాసన్ నెగెటివ్ రోల్



## మారిన పుష్ప పుష్ప సాంగ్ లాంచ్ టైం పుష్ప ది రూల్ నయా లుక్ వైరల్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పుష్పరాజ్‌గా తన మ్యానరిజంతో ప్రేక్షకులతో ఈలలు వేయించేందుకు రెడీ అవుతున్నాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పుష్ప.. ది రూల్ మ్యూజికల్ అప్‌డేట్‌వచ్చిందని తెలిసిందే. పుష్ప ది రూల్ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప పుష్ప ను లాంఛ్ చేశారని తెలిసిందే. ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను రేపు ఉదయానికి విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే టైమింగ్‌లో స్వల్ప మార్పు చేశారు. ఉదయానికి బదులుగా రేపు సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ నయా లుక్ ఒకటి షేర్ చేశారు. బన్నీ సిగరెట్ కాలుస్తూ పుష్పరాజ్ గెటప్‌లో ఇరగదీసే లుక్‌లో కనిపిస్తున్నాడు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాలీ భాషల్లో కూడా పాట సందడి చేయనుంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సుకుమార్ (%ాబనెబఝితీ%) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నుడు. రీసెంట్‌గా లాంఛ్ చేసిన పుష్ప ది రూల్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్ యూట్యూబ్‌లో 138 వాచింగ్ హవర్స్‌లో 110 మిలియన్ వ్యూస్, 1.55 మిలియన్ లైక్స్‌తో సోషల్ మీడియాలో నంబర్ 1 స్థానంలో టాప్ ట్రెండింగ్‌లో నిలిచి.. సెన్సేషనల్ రికార్డు కూడా సొంతం చేసుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.

## డార్లింగ్స్ మీకు ఒక చిన్న సర్‌ప్రైజ్.. కల్కి 2898 ఏడీ అప్‌డేట్ ఏంటో మరి..?

టాలీవుడ్ ప్రేక్షకులకు ఎన్నో ఆల్‌టైమ్ బ్లాక్ బస్టర్ సినిమాలను అందించింది టాప్ బ్యానర్ వైజయంతీ మూవీస్. ఈ బ్యానర్ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ తో తెరకెక్కిస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ (%ఖఝశ్రీఎఐ 2898 ూణ%). సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసినటైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా మారాయి. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా వైజయంతీ మూవీస్ ఓ సస్పెన్స్ వార్తతో అందరిలో క్యూరియాసిటీ పెంచుతోంది. డార్లింగ్స్ మీకు ఒక చిన్న సర్‌ప్రైజ్.. కల్కి 2898 ఏడీ అప్‌డేట్ కోసం వేచి ఉండండి అని ట్వీట్ చేసింది. ముంబై ఇండియన్స్ వర్సెస్ లక్నో సూపర్ జియాంట్స్ లీగ్ మ్యాచ్ సందర్భంగా నేడు రాత్రి 8:20 గంటలకు ఆ అప్‌డేట్ ఏంటో క్లారిటీ ఇవ్వనున్నారట. మరి అప్పటిదాకా వెయిట్ చేయండి. ఇంతకీ ఈ సినిమా నుంచి ఎలాంటి వార్త ఉండబోతుందనని చర్చల్లో మునిగిపోయారు మూవీ లవర్స్, ప్రభాస్ అభిమానులు. ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. బీటౌన్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. నాగ్ అశ్విన్ అండ్ ప్రభాస్ టీం రీసెంట్‌గా ఇటలీలోని సర్దినియా ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే పాటను చిత్రీకరించారని తెలిసిందే. ఈ సాంగ్ సూపర్ స్టైలిష్‌గా ఉ ండబోతున్నట్టు లొకేషన్‌లో ప్రభాస్, దిశాపటానీ స్టైలిష్ స్టిల్స్ చెప్పకనే చెబుతున్నాయి.







# వైద్యశాఖలో "అవినీతి జలగలు"-ఎపిసోడ్-3

# ఆ అవినీతి అధికారిని నేనే!?

## తనకు తానే ప్రకటించుకున్న ఆ జిల్లా వైద్యాధికారి?






- ఆవేశంలో నేటిధాత్రికి లీగల్ నోటీసులు పంపి ఇరుక్కుపోయింది? ▶▶ అమాత్యా...! కొందరు అధికారులు ఆరోగ్య శాఖను భ్రష్టు పట్టిస్తున్నారు?
- ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు? ▶▶ డిప్యూటేషన్ల రద్దు ఆదేశాలు ఉల్లంఘిస్తున్నారు?
- కులాన్ని అడ్డు పెట్టుకొని కుర్చీలలో తిష్ట వేసుకుంటున్నారు! ▶▶ వార్తలు రాసిన మీడియా మీద చిర్రుబుర్రులాడుతున్నారు!
- ఆరోగ్య శాఖ మంత్రిగారు ఈ వార్త చూడండి. ▶▶ గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుమున్న ఆ అధికారి!
- నేటిధాత్రి చెప్పింది ఒక ఉన్నతాధికారి..అని మాత్రమే చెప్పింది? ▶▶ కానీ ప్రధాన అధికారి ఉలికిపాటుతో స్పందించింది?
- డిప్యూటేషన్ ఆపుకొని మరీ కొలువు వెలగబెడుతోంది? ▶▶ ఎమ్మెల్యేల మద్దతుతో డిప్యూటేషన్ ఆపుకున్నది?
- ఆ విషయం తేల్చడానికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సమయం లేదట! ▶▶ విచారణకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సమయం కావాలట?
- ఒక ప్రభుత్వ అధికారి మీడియాకు లీగల్ నోటీసు పంపాలంటే పై అధికారి అనుమతి తప్పని సరి?
- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అలాంటి అనుమతి ఏదైనా ఇచ్చారా? ▶▶ ఇలాంటి వైద్యాధికారుల మూలంగా బద్‌నాం అయ్యేది ప్రభుత్వమే!
- విమర్శల పాలయ్యేది వైద్య మంత్రిత్వ శాఖనే? ▶▶ రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి అధికారులను "మంత్రి పొంగులేటి" ఏరివేస్తున్నారు?
- వైద్య శాఖలో అవినీతి అధికారులను మంత్రి ఉపేక్షిస్తున్నారా? అన్న ప్రశ్నకు తావివ్వంకండి!
- తెలంగాణలో అందరికీ డిప్యూటేషన్లు రద్దైనా..శిరీషకు మాత్రమే ఎందుకు రద్దు కాలేదు?
- ఆమె వెనుక వున్న పెద్దలెవరు?-ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నదెవరు? ▶▶ అవినీతి అధికారిపై చర్యలు తీసుకోలేనంత బిజీ డిహెచ్ కు ఏముంది?
- కనీసం విచారణకు ఆదేశించే సమయం ఎందుకు లేకుండా పోతోంది? ▶▶ ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వం అబాసుపాలయ్యేది?

## ఆవేశంలో నేటిధాత్రికి లీగల్ నోటీసులు పంపి ఇరుక్కుపోయింది?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- వైద్య శాఖను ప్రక్షాళన చేయండి? ▶▶ ఏళ్ల తరబడి తిష్ట వేసిన వారిని కదిలించండి?
- వైద్య సేవలు వదిలేసి వ్యాపారాలు చేస్తున్న వారిపై దృష్టి పెట్టండి.
- ప్రైవేటు క్లినిక్‌లు పెట్టి ప్రజలను దోచేస్తున్నారు చూడండి?
- వ్యాపారాల పేరుతో ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న వారినుంచి ...తిన్నది కక్కించండి!
- అవినీతి ఆపండి అంటే నేటిధాత్రికి లీగల్ నోటీసులా?
- ప్రజా పాలనలో వైద్య శాఖలో అవినీతి అధికారులకు పెద్ద పీటలా?

హైదరాబాద్,నేటిధాత్రి:

గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లే వుంది. చట్టం ఎవరికీ చుట్టంకాదు. అందులోనూ అవినీతి అధికారులకు అసలే కాదు. అన్యాయం చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదు. పరపతితో కొంత కాలం చట్టం చుట్టంలా కనిపించినా , న్యాయ స్థానంలో తీర్పుతో నీళ్లేమిటో..పాలేమిటో నిజానిజాలు తేలిపోతాయి. అవినీతి బైట పడుతుంది. అయినా ఇక్కడ ముందు చెప్పుకోవాల్సిన విషయం ఒకటుంది. నేటిధాత్రి రాసిన వార్త కథనం ఏదో కట్టు కథ కాదు. పిట్ట కథ అంతకన్నా కాదు. ప్రజలు పన్నుల నుంచి జీతాలు తీసుకుంటూ, ప్రభుత్వ



## రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి అధికారులను "మంత్రి పొంగులేటి" ఏరివేస్తున్నారు



నిధుల దుర్వినియోగంపై రాసిన వార్త. ఆ వార్తను సంబంధిత అధికారి జీర్ణించుకోలేకపోతే, అసలు పొరపాటే చేయకుండా వుండాలి. అవినీతికి పాల్పడకుండా వుండాలి? ఇక్కడ మరో ముఖ్యమైన విషయం. ఆ వార్తలో ఎక్కడా జిల్లా ముఖ్య వైద్యాధికారి అన్న పదం లేదు. జిల్లాలో ఉన్నతాధికారి అన్న పదాన్ని మాత్రమే వాడడం జరిగింది. మరి ఏ ఉన్నతాధికారి ఆ నేటిధాత్రి వార్తకు స్పందించలేదు. కేవలం ఒక్క డాక్టర్. శిరీష మాత్రమే స్పందించింది. ఆ వార్త తన గురించే అని తనకు తానే నిర్ధారించుకున్నట్లుంది. అందుకే నేటిధాత్రికి లీగల్ నోటీసులు పంపించింది. ఆ వార్తలో వున్నది నేనే అని డాక్టర్. శిరీష స్వయంగా ప్రకటించుకున్నటైంది. అంటే అవినీతికి పాల్పడినట్లు ఒప్పుకున్నట్లే అయ్యింది. ఇంకా లీగల్ నోటీసులకు తావెక్కడుంది. సరే..నోటీసులు పంపించారు... పత్రికలున్నవే సమాజంలో జరిగే అన్యాయాలను ప్రశ్నించడానికి! అవినీతిని ఎండగట్టడానికి! అసమానతలు రూపు మాపడానికి! అంతే కాని అధికారులు అవినీతిని చూస్తూ ఊరుకోవడానికి కాదు. అవినీతిని ఏ మీడియా ఉపేక్షించదు. తన అక్షరాలతో అవినీతి పరులను సమాజం ముందు దోషులుగా నిలబెడుతుంది. ఉన్నత విద్యావంతులకు ఈ మాత్రం తెలియదా? జిల్లాలో ఎంతో మంది వైద్యాధికారులున్నారు. కాని తనకు తానే...అది నేనే అని డాక్టర్. శిరీష్ ఎందుకు స్పందిచించనట్లు? ఆ అధికారి అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎందుకు వస్తున్నాయి? అవినీతికి పాల్పడినప్పుడు ఆత్మాభిమానం గుర్తు రాలేదా? ఆత్మగౌరవం అడ్డు రాలేదా? అసలు ఇక్కడ తేలాల్సింది అవినీతి జరిగిందా? లేదా? అన్నదే ప్రధానాంశం. మేం అవినీతి చేసుకుంటూ పోతాం..వార్తలు రాస్తే మీడియా మీద పరువు నష్టం దావా వేస్తాం...లీగల్ నోటీసులు పంపిస్తామంటే తప్పు, ఒప్పుగా మారుతుందా? అన్యాయం మాసిపోతుందా?

### అవినీతి మీద వార్తలు రాయొద్దా? అన్యాయాలను ప్రశ్నించొద్దా?

అసలు వార్తల్లో వాస్తవాలు లేకుంటే మీడియా ముఖంగా ఖండించుకునే అవకాశం వుంది. ప్రభుత్వాధికారులంటే జవాబుదారులు కాదా? వారు చేసే అవినీతిని ఉపేక్షించాలా? ఆత్మాభిమానం డాక్టర్. శీరీషకుమాత్రమే వుంటుందా? ఆమె వల్ల నష్టపోయిన ఉద్యోగులకు లేదా? ఆమె ద్వారా కులం పేరుతో దూషిణలు ఎదుర్కొన్నవారిది ఆత్మ గౌరవం కదా? వారిని కనీసం మనుషులగా చూడా పరిగణించాలన్న ఆలోచన వుండొద్దా? జిల్లాలోని ఆసుపత్రులకు వెల్ల వేసేందుకు వచ్చిన నిధులు దుర్వినియోగం కాలేదా? కాకుంటే ఆ లెక్కలు బైట పెట్టండి? అది జిల్లా ఉన్నతాదికారిగా డాక్టర్. శిరీష బాధ్యత. కేంద్ర ప్రభుత్వ నిదులు దుర్వినియోగం కాలేదని ఎందుకు చెప్పడం లేదు? తెలంగాణ వ్యాప్తంగా వైద్య శాఖలో డిప్యూటేషన్లు రద్దు చేసినా, డాక్టర్. శిరీష అక్కడే ఎలా ఉద్యోగం చేస్తోంది. ఆమెకు నిబంధలను వర్తించవా? ప్రభుత్వ ఆదేశాలు బేకాతరు చేసినట్లు కాదా? ఒక వేళ ఆమెకు మాత్రమే ప్రత్యేకంగా ఏదైనా జీవో ఇచ్చారా? వుంటే అది బహర్గితం చేయొచ్చు కదా? ప్రభుత్వం మారిన తర్వాత నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వర్తించడాన్ని మీడియా ప్రశ్నించదా? అలా ప్రశ్నిస్తే ఆత్మ గౌరవం దెబ్బతింటున్నట్లా? ప్రజా జీవితంలో వున్నవారు, ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న వారు ఖచ్చితంగా జవాబు దారీ తనంగా వుండాలి.

### ఇక్కడ డాక్టర్. శిరీష్ కొన్ని ప్రశ్నలకు సమాదానం చెప్పాల్సిన అవసరం వుంది.

నేటిధాత్రి రాసిన వార్తను తనకు తానుగానే స్వయంగా ప్రకటిం చుకున్న డాక్టర్. శిరీష వివరణ ఇవ్వాల్సిన బాధ్యత విస్మరించింది. తన బాధ్యతను తప్పించుకునే క్రమంలో నేటిదాత్రికి లీగల్‌నోటీసులు పంపించారు. నేటిధాత్రి మీద పరువు నష్టం దావా వేస్తే నిజం అబద్ధమౌతుందా? చేసిన అక్రమాలు సక్రమాలౌతాయా? అంతే కాకుండా నేటిదాత్రి వార్త అధికారి విధినిర్వహణ గురించే తప్ప వ్యక్తిగతం కాదు. ఆ కుర్చీలో కూర్చున్నవారిగానే పరిగణించాలి. అందుకు ఆడ, మగ, కులం, మతం, బాషా బేదాలుండవు. మహిళా ఉద్యోగి అవినీతి సాగిస్తుంటే మీడియా చూస్తూ ఊరుకోవాలా? నిజానికి ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడడం నేరం. ఆ మాత్రం తెలియకుండానే నిధులు పక్కదారి పట్టించారా? నిబంధనలు తుంగలో తొక్కి కాంట్రాక్టు అప్పగించారా? అది నేరం కాదా? ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రజల్లో సరైన అభిప్రాయం లేదు. కేవలం కొందరు అవినీతి పరుల మూలంగా మొత్తం ఉద్యోగ సమాజమే ఆరోపణలు ఎదుర్కొంటోంది. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటూ, ప్రజలను పీడించుకుతింటున్న వాళ్లున్నారు. అలాంటి వారిని ఏరి వేయడం, వారి అవినీతిని వెలుగులోకి తేవడం మీడియా కర్తవ్యం. అవినీతి పరులను పట్టించడమే కాదు, నిజాయితీ పరులను కాపాడడం కూడా నేటిదాత్రికి తెలుసు. ఇటీవల కొందరు ఉద్యోగులు సమావేశాన్ని తప్పు పడుతూ ఎన్నికల సంఘం వారిపై వేటు వేసింది. అప్పుడు ఆ ఉద్యోగులకు అండగా నిలిచింది నేటిదాత్రి మాత్రవే. ఆ ఉద్యోగుల కొలువులు మళ్లీ తెప్పించడంలో నేటిధాత్రి కీలక భూమిక పోషించింది. ఎన్నికల సంఘం నిర్ణయంలో లోపం వుందని తెలియజేయడం జరిగింది. ఇదీ నేటిదాత్రి అక్షరానికి వున్న విలువ.

### తప్పుచేసిన వాళ్లే వితండ వాదం చేస్తారు. ఇదే ఉద్యోగులను మరింత కష్టాల్లోకి నెట్టేస్తుంది.

తప్పు చేస్తున్నారని హెచ్చరించే మీడియాను ఎప్పుడైతే తప్పు పడతారో అప్పుడే వారి గోతి వారు తీసుకుంటున్నట్లు లెక్క. గతంలో ఓ సబ్ రిజిస్ట్రార్ పైకి సమాజ సేవకురాలిగా పేరు కోసం పాకులాడుతూ, విచ్చలవిడి అవినీతికి పాల్పడింది. ఆ విషయం నేటిధాత్రి వెలుగులోకి తెచ్చింది. వరుస కథనాలు రాయడం జరిగింది. నా అవినీతిని నిరూపిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తానని ప్రకటించింది. నేటిధాత్రి మూలంగా ఆత్మగౌరవం దెబ్బతిన్నదంటూ లీగల్ నోటీసులు కూడా పంపించింది. ఆఖరుకు ఏసిబికి పట్టుబడింది. ఆమె కూడబెట్టిన ఆస్థులన్నీ వెలుగులోకి వస్తున్నాయి. అమాయకులను కూడా పీడించుకొని తిన్న ఆమె అవినీతి బండారం మొత్తం బైవడింది. ఇప్పుడు ఆమె బాధితులంతా రోడ్డెక్కుతున్నారు. వారికి జరిగిన అన్యాయం గురించి చెబుతున్నారు. ఆనాడు నేటిధాత్రి రాసిన ప్రతి అక్షరం నిజమైంది. ఆమె ఆస్థులు చిట్టా మొత్తం బైటపడింది. అలా ఎంతో మంది రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల గురించి నేటిధాత్రి రాయడం జరిగింది. వాళ్లపై విచారణలు అనేకం జరుగుతున్నాయి. అదీ నేటిధాత్రి అక్షరం నిబద్ధత. అంతే గాని చేసేదిచేస్తాం...అవినీతిని ప్రశ్నిస్తే నోటీసులిస్తామనే వారిని నేటిధాత్రి ఇరవై ఏళ్లలో ఎంతో మందిని చూసింది. వారి జీవితాలు సమాజం ముందు నిలిపింది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. జిల్లా వైద్యాధికారి వల్ల నష్టపోయిన, జీవితాలు ఆగమైన చిరుద్యోగులు నేటిధాత్రికి చెప్పుకొని తన గోడు వెళ్లబోసుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. జరుగుతున్న అక్రమాలపై వివరాలు అందించారు. గిరిజన బిడ్డలను ఎలా సంబోదిస్తారో..పూ స గుచ్చినట్లుచెప్పారు. అవే విషయాలను, వివరణాత్మకంగా నేటిధాత్రి పాఠకుల మందుంచింది. ఆ వార్త డాక్టర్. శిరీషకు నచ్చలేదు. నోటీసులు పింపించారు. నోటీసులు పంపించినంత మాత్రాన అవినీతి మాసిపోతుందా? అక్రమాలు వెలుగుచూడకుండా వుంటాయా? ఉద్యోగ నిర్వహణలో అవకతవకలకు పాల్పడడం నేరం. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేయడం అంతకన్నా నేరం. ప్రభుత్వ వైద్య సేవలందించే గురుతర బాద్యతలో వుండి, సేవకు ప్రాదాన్యత నివ్వకపోవడం తప్పు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ, ప్రైవేటు ఆసుపత్రి నిర్వహణ చట్ట విరుద్ధం. ఇవన్నీ తప్పులు కళ్లముందు కనిపిస్తుంటే... మీడియా ప్రశ్నించదా? వార్తలు ప్రచురించదా? అయినా ఒక ప్రభుత్వాధి కారి మీడియాకు లీగల్ నోటీసులు పంపాలంటే పై అధికారుల అనుమతి తప్పనిసరి. మరి సంబంధిత అధికారికి ఏ అధికారి అనుమతినిచ్చాడన్నది కూడా తేలాల్సివుంది.

## అమాత్యా...కొంతమంది వైద్యాధికారులు ఆరోగ్యశాఖను భ్రష్టుపట్టిస్తున్నారు...?



ఒక్కసారి సమీక్ష నిర్వహించడండి. ప్రభుత్వ ఆదేశాలను బేకాతరు చేస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఏళ్ల తరబడి కుర్చీలను అంటిపెట్టుకుంటున్నారు. డిప్యూటేషన్ల మీద వచ్చి కూడా సంవత్సరాల కొద్ది పాతుకుపోతున్నారు. వారిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దుచేసింది. భద్రాద్రి జిల్లా వైద్యాధికారికి మాత్రం ప్రభుత్వ ఆదేశాలు చెల్లవా? ప్రభుత్వమేమైనా ఆ అదికారి కోసం నిబంధనలు సడలిలించిందా? ప్రత్యేకంగా జీవోలు ఏమైనా జారీ చేసిందా? అంతే కాదు కులాన్ని అడ్డం పెట్టుకొని కుర్చీలో తిష్టవేసుకొని కూర్చుంటున్నారు. గత ప్రభుత్వంలో ఆ అధికారి కుల పెద్దల ఆశీస్సులతో ఇంత కాలం సాగారు. ఇప్పుడు కూడా అదే కులపెద్దలు అండతో అక్కడే కొనసాగుతున్నారు. డిప్యూటేషన్ వర్తించకుండా నిబంధనలు పాతర వేశారు. ఈ విషయాన్ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ దృష్టికి తీసుకెళ్తే ఆయన సమయం లేదంటూ దాట వేస్తున్నారు. అంటే ఎక్కడో తేడా కొడుతోంది. ప్రభుత్వాధికారులు ఒకే చోట పాతుకుపోవడానికి కారణం ఏమిటి? అందులోనూ వైద్య సేవలు అందించే వ్యవస్థలో ఒకే చోట పని చేయడం ఏమిటి? వైద్య రంగం సేవ రంగంలో ఎంతో గొప్పది. అందులో ఎంతో మంది గొప్ప గొప్ప వైద్యులు ప్రజలకు సేవలం దిస్తున్నారు. అలాంటి వ్యవస్థ కొంత మంది వల్ల అబాసుపాలౌతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారులకు మితిమీరిన స్వేచ్ఛ అంత మంచిది కాదు. ప్రభుత్వాలెప్పుడూ కొంత మంది అధికారుల తీరు వల్ల కూడా బద్‌నాం అయిన సందర్భాలు కోకొల్లలు. అవినీతి అదికారుల మూలంగా ప్రజలు పార్టీలను తిరస్కరించిన సందర్భం బిఆర్‌ఎస్ విషయంలో చూశాం. ఏ ప్రభుత్వంలో అదికారులు ఎక్కువ నిజాయితీగా పనిచేస్తారో ఆ ప్రభుత్వంపై ప్రజలు ఎక్కువ విశ్వాసం పెంచుకుంటారు. గత బిఆర్‌ఎస్ తెచ్చిన ధరణి మూలంగా అటు రెవిన్యూ, ఇటు రిజిస్ట్రేషన్ శాఖల అదికారుల తీరుతో ఎంతో మంది ఇబ్బందులు పడ్డారు. అది పరోక్షంగా బిఆర్‌ఎస్ మీద తీవ్ర ప్రభావం చూపింది. అలా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగకూడదనుకుంటే అధికారుల తీరుపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండాలి. అవినీతికి పాల్పడిన అదికారులను ఉపేక్షించొద్దు. తాజాగా రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతికి పాల్పడిన అధికారులపై సంబంధింత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొరడా ఝులిపిస్తున్నారు. ఆ శాఖను ప్రక్షాళన చేస్తున్నారు. అలాగే ప్రజల జీవితాలతో ముడిపడిన ఆరోగ్య శాఖపై కూడా మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టిపెట్టి, వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వారిని గుర్తించాలి. మీడియాలో వస్తున్న వార్తలను పరిగణలోకి తీసుకొని ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలి. తమకు ఎదురులేదు..మంత్రుల అండదండలు వున్నాయని ప్రచారం చేసుకొనే కొంత మంది అధికారులు కొన్నేళ్లుగా తిష్ట వేసుకొని వుంటున్నారు. గత ప్రభుత్వంలో పెద్దల ఆశీస్సులతో తిష్ట వేసుకున్నవాళ్లే, కొత్త ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారు. కొత్త ప్రభుత్వంలో మంత్రులను కూడా ప్రసన్నం చేసుకుంటున్నారన్న అపవాదులు వస్తున్నాయి. అలాంటివి విస్తృత ప్రచారం కాకముందే, పాతుకుపోయిన వారిని తప్పించే ప్రయత్నం చేయండి. ఏ అధికారి రెండేళ్ల కంటే ఎక్కువ కాలం కొనసాగ కూడదు. కాని వైద్య శాఖలో కొంత మంది కొన్నేళ్లుగా పాతుకుపోయినవారున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి వారి డిప్యూటేషన్లు రద్దు చేయబడ్డాయి. కాని కొందరు వెరీ వెరీ స్పెషల్ అన్నట్లు కొనసాగుతున్నారు. పైగా వారి ఆగడాలపై వార్తలు రాస్తే లీగల్ నోటీసులు పంపిస్తున్నారు. అంటే వారి వెనక ఈ ప్రభుత్వ పెద్దలు కూడా వున్నారా? అన్న అనుమానం కలుగకమానదు. కాస్త భద్రాద్రి జిల్లా వైద్య శాఖ మీద దృష్టిపెట్టండి. మీడియా కథనాలు చూడండి. ప్రక్షాళన చేయండి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్ స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999